
# నరకములో 23 నిమిషాలు

## - బిల్ వెఇసె




*ఇది కేవలము ఆడియో(వినబడే) సీడీ నుండి తీసుకుని అనువదించబడినదికానీ పుస్తకమునుండి కాదు. పూర్తి కథ కోసం తన పుస్తకమును కొనుగోలు చెయ్యవలెను! ఇది కేవలము కన్సాస్ నగరము, కె. ఎస్. (అమెరికా లోని కన్సాస్ నగరము) లోని ఒక సభలో జరిగిన దాని నుండి తీసుకొనబడినది. అతనికి నరకములో ఈ అనుభవము నవంబర్ 23, 1998 లో జరిగినది.*

కొన్ని నెలల క్రితం మైక్ బిక్లె అను నేను ఇంటర్నేషనల్ హౌస్ అఫ్ ప్రయెర్ పని చేస్తున్నప్పుడు నరకం అనే అంశం గురించి బోధించమని అగబడితిని. ఆ అంశం గురించి నేను చదువుతుండగా నా స్నేహితుడు స్టీవ్ కార్పెంటర్ నాకు ఒక టేప్(టేప్ రికార్డర్ లో పెట్టి వినేది) ని ఇచ్చాడు. మీరు వినబోతున్న ఆ టేప్ లో ఉన్న సందేశం చెప్పినది బిల్- వెఇసె మరియు అతని భార్య అన్నెత్తె. ఇది, నన్ను నా కుటుంబంతో, స్నేహితులతో మరియు నాకు తెలియని వారితో నేను మెలిగే తీరుని పూర్తిగా మార్చినది. సంపూర్తిగా మార్చివేసినది. నేను

ఎంతమాత్రము కూడా అతిసయస్పదముగ మాట్లాడుట లేదు. ఇది నన్ను,ఈ భూమి మీద నాకు మిగిలి ఉన్న మరి కొన్ని సంవత్సరములను నేను ఎలా చూస్తానో అనే తీరుని ఇది సంపూర్తిగా మార్చివేసినది. ఈ రోజు దేవుడు నీలో కూడా ఈ మార్పును తీసుకువస్తాడని నా ప్రార్థన. నేను ఈ సందేశం గురించి అతిసయస్పదముగా చెప్పలేను. బిల్ ఒక క్రైస్తవుడు. అతని 16వ సంవత్సరమున తనని తాను దేవునికి అర్పించుకున్నాడు. అతను 32 సంవత్సరములుగా దేవుని ఎరిగియున్నాడు. అతను 1976వ సంవత్సరమున కాలిఫోర్నియాకి వెళ్లిపోయి అక్కడ 10 సంవత్సరములు కోస్తా మెస లోని పాస్టర్ చక్ స్మిత్ సంఘమునందు తన సేవను కొనసాగించారు. బిల్, అతని భార్య వలే ఒక న్యాయవాది. గత 15 ఏళ్ళగా బిల్, కూటములో పాల్గొంటూ, ఆరంజ్ దేశమున, కాలిఫోర్నియాలో డాక్టర్ గారీ గ్రీన్ వాల్డ్ పాస్టర్గా ఉన్నప్పుడు, ఈగల్స్ నెస్ట్ కాలములో నాయకత్వము వహించెను. కొన్ని మాసముల ముందు ఈగల్స్ నెస్ట్ లో పాలిభాగస్తుడైన పాస్టర్ రౌల్ బిల్ దగ్గరకు వచ్చి "బిల్, దేవుడు నీలో చైతన్యం తీసుకురాబోతున్నాడు. తాను అమెరికా లోని కన్సాస్ నగరం నుండి ప్రారంభింపబోవుచున్నాడు. తాను నిన్ను అక్కడికి పంపాలనుకుంటున్నాడు; నీవు అక్కడకి వెళ్ళాలి". బిల్ మరియు అన్నెట్టె తమ జీవితకాలం లో కన్సాస్ నగరమునకు వెళ్ళలేదు. మరుసటి రోజు నేను బిల్ ని పిలిచి- " మీరు నాతోపాటు కన్సాస్ నగరమునకు రాగలరా? నేను మీ వీడియో (టేప్) చూసి మీరు అక్కడికి రావలసి ఉంది అని తెలుసుకున్నాను." మీరు నాతోపాటు రాగలరా అని అడిగాను. దేవుని ఆజ్ఞ ప్రకారం వారు ఇక్కడ ఉన్నారని నేను నమ్ముచున్నాను.

మీరు ఇప్పుడు నరకము యొక్క దర్శనము వినబోతున్నరు. అంతకంటే ముఖ్యమైనదిగా మీరు ఈ సమస్త లోకం మీద దేవుని యొక్క ప్రేమ మరియు సహవాసదర్శనము వినబోతున్నారు. బిల్ నరకంలో ఉంచబడ్డాడు. అతను అసాధారణంగా దేని గురించి ఎక్కువగా విచారించేవాడుకాడు. అయితే చాల మంది నిజమైన దర్శనములను చూసారు కానీ, బిల్ ఒక్క అర్ధగంట పాటు నరకమునందు వేదన అనుభవించి బయటకు రావడానికి కూడా ఆశలు వదులుకున్నారు. బిల్ మరియు అతని భార్య దేవుని కార్యములకు, దేవునికి సంపూర్ణముగా అర్పింపబడి, పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడిన వారై ఉన్నారు. మీరు కూడా అతనిని ఇష్టపడతారు. బిల్ ని మరియు అన్నెట్టె వెఇసె ని ఆహ్వానిద్దాం.

(బిల్ పెఇసె మాట్లాడుతూ)

ఇక్కడ ఉండటం నాకు గౌరవప్రదంగా ఉంది. ఈ పూర్తి ప్రయాణము మాకెంతో ఆశీర్వాదకరముగా ఉన్నది. హాల్ చెప్పిన విధంగా మేము ఇంతకుమునుపు భూమిఆస్తుల(రియల్ ఎస్టేట్) వ్యాపారం లో ఉండెడివారము. మేము ఇప్పుడు చేసేది జీవనం కొరకు లేదా ధనం సంపాదించుటకు చేయుటలేదు. దేవుడు, ప్రపంచానికి దేవుని యొక్క ప్రేమ మరియు ఈ ప్రపంచంలో ఉండే తను సృష్టించిన ఏ ఒక్కరు కూడా ఏ చోటుకైతే వెళ్ళకూడదు అని చెప్పదలచుకున్నారో అందుకోసం మమ్మల్ని ఇక్కడకు వెళ్ళమని చెప్పారని మాత్రమే తెలుసు. అందుకే మేము ఇక్కడ ఉన్నాము. కాబట్టి సమయనిమిత్తము వలన నేను ఈ సాక్ష్యమును తగ్గించి కేవలము అ యొక్క అంశము లోనికి మాత్రమే వెళ్ళబోతున్నాను.

మీ మదిలో కొన్ని సందేహాలు, ప్రశ్నలు ఉండి ఉంటాయి కనుక నేను ముందుగా వాటిగురించి మాట్లాడాలనుకుంటున్నాను. నేను మాట్లాడుతుండగా వింటూంటే నాకు వచ్చే మొదటి ప్రశ్న ఏమయి ఉంటది అంటే – "నీకు వచ్చినది కేవలం కల మాత్రమే కాదు అని ఎలా తెలుసు? అది ఒక చెడు కల?" కొన్ని సంగతులు చెప్పబోయే ముందు, మొట్టమొదట, అప్పుడు నేను నా దేహాన్ని వదిలేసాను. నేను తిరిగి వచ్చినప్పుడు నా దేహం క్రింద పడి ఉండడం నేను చూసాను కనుక నేను ఖచ్చితముగా చెప్పగలను. అది నా దేహాన్ని విడిచిపెట్టిన తరువాత కలిగిన అనుభవమే. కొందరు క్రైస్తవులు చెప్పయుంటారు –" క్రైస్తవులు తమ దేహాన్ని వదిలిపెట్టకూడదు అని". కానీ అది నిజం కాదు.

2 కొరింథీయులు 12:2 లో పౌల్ మూడవస్వర్గానికి కొనిపోబడినప్పుడు, అతను చెప్పాడు - " అతడు శరీరముతో కొనిపోబడెనో నేనెరుగను, శరీరములేక కొనిపోబడెనో నేనెరుగను". అతను తనకు తెలియదు అని అంటున్నాడు కనుక అది సాధ్యపడుతుంది అని అర్థం. మరియు అతను మొదటి వాక్యంలో చెప్తున్నాడు అది అతని దర్శనము అని. కాబట్టి ఈ దర్శనము కూడా ఈ వర్గము క్రిందకి చెందినదే.

యోబు 7:14 లో -“ నీవు స్వప్నములవలన నన్ను బెదరించెదవుదర్శనములవలన నన్ను భయపెట్టెదవు”. కాబట్టి ఇది ఖచ్చితముగా దేవుడు చేసినదే, దర్శనముతో నన్ను భయపెట్టాడు. మరల నేను తిరిగి వచ్చాక, తేరుకోవడానికి మరియు మామూలు వ్యక్తిని అవడానికి నాకు ఒక సంవత్సరము తీసకున్నది. నేను ఎంత భయభ్రాంతులకు గురయ్యి కలవరము చెందాను అంటే ఇది నా దృష్టిని, దేవునికి ఎలా కృతజ్ఞతలు చెప్పాలో మరియు ఎలా సాక్ష్యము ఇవ్వాలి అను దాని గూర్చి నన్ను పూర్తిగా మార్చివేసినది. నేను నా భర్యని ఒక్క నిమిషము ఇలా పైకి రమ్మంటున్నాను. ఎందుకంటే, అప్పుడు ఏమి జరిగినదో నాకు తెలియదు కాబట్టి తను నా దేహాన్ని మా ముందుగది లో చూసినప్పుడు ఏమి జరిగినదో తను వివరిస్తుంది. నేను తనని ఇప్పుడు వివరించమని కోరుకుంటున్నాను. ధన్యవాదములు.

(బిల్ భార్య అన్నెత్తె మాట్లాడుతూ)

నేను నిద్రలేచేసరికి అప్పుడు సమయం 3:23 అయ్యింది. నాకు అది బాగా గుర్తుంది. ఎందుకంటే నేను నా డిజిటల్(సంఖ్యలు మాత్రమే పడే) గడియారంలో చూసాను మరియు బిల్ నా ప్రక్కన లేడు అని గమనించాను కనుక, మరియు అప్పుడు మా ముందుగది నుండి పెద్దగా అరుపులు వినిపిస్తున్నాయి. నేను ఆ వైపుగా నడవసాగాను. నేను నా భర్తను ఎన్నడూ చూడని విధంగా చూసాను. ఇదివరకు ఎవరైనా బిల్ ని ఎరిగి ఉంటే, బిల్ చాలా నిదానస్తుడు, సౌమ్యుడు మరియు మంచి కార్యాచరణ స్వభావం గల వ్యక్తి .తను చిన్న వాటికి చెలించని స్వభావం కలవాడు మరియు చిన్న విషయాలకు కోపగించుకుని, ఇతరుల మీద ఎగిరే స్వభావం కలిగినవాడు కాదు. ఏదైనా కానివ్వండి, నేను అతనిని భయంకరముగా కలవరపడుతుండగా చూసాను. తను అలా భయంకరముగా కలవరపడుతుండడం నేను నిజముగా, ఖచితముగా చూసాను. అతడు తన పుర్రెని, తన తలని గట్టిగా రెండు చేతుల మధ్యలో పట్టుకుని బిగ్గరగా ఏడుస్తూ అరవడం చూసాను. తను ఒక చిన్నపిల్లవాడిలా ముందుగదిలోని నేల మీద పడిఉన్నాడు. నాకు ఏమి చెయ్యాలో గోచరించలేదు. నేను తనకి గుండెపోటు వచ్చిందేమో అని అనుకున్నాను. నేను అప్పుడు ప్రార్ధన చెయ్యడం మొదలుపెట్టగా తను నాతో అన్నాడు - " ప్రార్ధన చెయ్యి, దేవుడు నా మెదడులో నుండి ఇది తీసివేయ్యునట్లు! దేవుడు నన్ను నరకమునకు తీసుకుని వెళ్ళాడు. నా శరీరం చచ్చిపోతున్నది అని నాకు అనిపిస్తుంది. దీన్ని భరించడం

నా వల్ల  కావడంలేదు". కనుక నేను తనకోసం ప్రార్ధన చెయ్యడం మొదలుపెట్టగా తను 10-20 నిమిషాలలో నెమ్మదించసాగాడు. తను అచ్చంగా భయంకరముగా కలవరిస్తున్నాడు. ఎలా అంటే ఎవరో వియత్నామ్ నుండి మరల తిరిగి వచ్చినట్లు, లేక ఒక భయంకరమయిన కారు ప్రమాదం జరిగి, దానినుండి కోలుకుంటున్న వారిలా ఉన్నాడు. అది కేవలం ఒక భయంకరమయిన కల నుండి మేల్కొన్న వాడిలా లేదు!. అందుకే నేను దీని గురించి సాక్ష్యం చెప్పదలుచుకున్నాను.

(బిల్ వెఇసె మాట్లడుతూ)

నేను ఉత్తమమయిన స్త్రీతో ఆశీర్వదింపబడినాను. దీనికై నేను దేవునికి ఘనత,మహిమలు చెల్లిస్తున్నాను. నాకు వివాహమయి 4 సంవత్సరములు అయినది. నేను ఆమెను 6 సంవత్సరములుగా ఎరిగియుంటిని. ఈ 6 సంవత్సరముల నా జీవితంలో శ్రేష్టమయిన సంవత్సరములుగా చెప్తాను. దేవునికి స్తోత్రములు.

నేను, ఈ అనుభవం నుండి తిరిగి లేచినపుడు, నాలాగా ఇంకా బైబిల్ లో ఎవరికైనా ఎప్పుడైనా నరకమును గూర్చి అనుభవం ఉన్నదా అని నేను తెలుసుకోవలనుకుంటున్నాను. కనుక నేను వెతకడం ఆరంభించాను. నేను ఎక్కువగా చక్ మిస్లెర్ చెప్పేవాటిని వింటాను. అతను అన్ని జాతులవారికి బైబిల్ గురువు మరియు నిజమయన పండితుడు. అంతేకాక యోనాకు  నరకము యొక్క అనుభవము ఉన్నాడని చెప్పేడివాడు. యోనా 2:2 లో ఈ విధంగా చెప్పబడియున్నది –" పాతాళగర్భములోనుండి నేను కేకలు వేయగా నీవు నా ప్రార్థన నంగీకరించియున్నావు". మరియు యోనా 2:6 లో ఈ విధంగా చెప్పబడియున్నది -" నేను మరెన్నటికిని ఎక్కిరాకుండ భూమి గడియలు వేయబడియున్నవి; పర్వతముల పునాదులలోనికి నేను దిగియున్నాను, నా దేవా, యెహోవా, నీవు నా ప్రాణము కూపములోనుండి పైకి రప్పించియున్నావు! ".

కాబట్టి కనీసం ఎవరో ఒకరు బైబిల్ లో నరకాన్ని చూసిన వాళ్ళు ఉన్నారు, వారే యోనా.

నేను ఇంకా ఏమి తెలుసుకోవలనుకుంటున్నాను అంటే, నేను కాల్వరి చాపెల్ యొక్క మొదటి దినాలలో పెరిగి పెద్దయ్యాను కనుక, ఎటువంటి ఆత్మ సంబంధమైన విష మైనను దేవుని యొక్క వాక్యములో ఉండి ఉంటుంది అని అక్కడ నాకు బోధింపబడినది. నేను అనుభవించినది నిజమై ఉంటే అది ఇంతకుమునుపు వాక్యములో ఉండే ఉంటుంది అని నేను ఎరిగేయుంటిని. కాబట్టి నేను పరిశోధన చెయ్యుట ఆరంభించి, నేను నరకమును గూర్చి చూసినది,వినినది,అనుభవించినది 400 లేఖనాలలో వర్ణింపబడి నాకు దొరికినవి. దీని గురించి

బైబిల్ లో ఇదివరకే ఉన్నది. కాబట్టి నేనేమి చెప్తున్నానో అది ఇంతకుముందే ఉన్నది. నేను మొత్తం 400 లేఖనాలలో ఉన్నది ఇప్పుడు చెప్పలేను కానీ, దీని గురించి ఇంకా వివరముగా కొన్ని లేఖనాలలో రాసినది చెప్పేటప్పుడు చెప్తాను. ఇంకో 14 మంది కూడా నాలాగే నేను వెళ్లి అనుభవించిన నరకములోని ఆ భాగమునకు  వెళ్ళారని కనుగొన్నాను. వారిలో చాలామంది చావుని దగ్గరగా అనుభవించిన వారు, ఆసుపత్రిలో చనిపొతూ వెనుకకు తీసుకురాబడినవారు.

త్వరగా దీనిగురించి మాట్లడుతూ: నేను, నా భార్య ప్రతి ఆదివారం రాత్రి జరిగే ప్రార్థనా కూడికలో  కొంతమంది అయ్యగార్లతో కూడుకునియున్నాము. మరియు ఎప్పటిలాగానే ఇంటికి వెళ్లి మామూలుగానే నిద్రపోయాము. తెల్లవారుఝామున సుమారు 3:00 గంటలకు నేను కొనిపోబడితిని. నేను అక్కడికి ఎలా వెళ్ళానో తిరిగివచ్చేదాక నాకు తెలీదు. అప్పుడు దేవుడు నాకు వివరించాడు. నేను ఒక బందిఖానాలో పడ్డాను. అది మీరు ఊహించునట్లు ఒక సాధారణమయిన బందిఖానాలాగా, పెద్ద రాళ్ళతో మరియు గట్టి చువ్వలతో చేయబడిన తలుపులతో ఉన్నది. అప్పటికీ నేను ఎక్కడ ఉన్నానో నాకు తెలియలేదు. నాకు తెలిసినది ఎమిటంటే అక్కడ చాలా వేడిగా ఉన్నది, భయంకరమయిన వేడిగా ఉన్నది. ఎంత వేడిగా ఉన్నదంటే నేను ఇంకా అక్కడ బ్రతికే ఉన్నానని నమ్మలేకపోయాను. నేను ఈ వేడి వలన తునాతునకలు అయిపోయాను అని అనిపించింది కాని నేను అప్పటికి కూడా బ్రతికేయున్నాను. కొంతమేరకు అక్కడ వెలుగు ఉన్నది. ఆ వెలుగు చూసి: "ఈ వెలుగు, నేను అక్కడ దృశ్యాలను చూడడానికి దేవుడు, వెలుగుని ఇస్తున్నాడు" అని అనుకొంటిని కాని ఆ వెలుగు ఒక్క నిమిషములో చీకటిగా మారిపొయినది.

యెషయా 24:22 లో ఈ విధంగా చెప్పబడియున్నది -" చెరపట్టపడినవారు గోతిలో చేర్చబడునట్లుగా వారు చేర్చబడి చెరసాలలో వేయబడుదురు బహుదినములైన తరువాత వారు దర్శింపబడుదురు...."

సామెతలు 7:27 " దాని యిల్లు పాతాళమునకుపోవు మార్గము ఆ మార్గము మరణశాలలకు దిగిపోవును ".

ఇక్కడ "ఇల్లు/గది" అనగా గది. కాబట్టి నరకములో ఒక భాగములో బందిఖానాలు, గదులు, అగ్ని గుండములు, పెద్ద పెద్ద అగ్ని ప్రదేశములు ఉంటాయి. కాని నేను కేవలము ఒక బందిఖానాలో మాత్రమే ఉంచబడితిని.

మరియు యోనా 2:6 లో-" పర్వతముల పునాదులలోనికి నేను దిగియున్నాను, నా దేవా, యెహోవా, నీవు నా ప్రాణము కూపములో…."

మరియు యోబు 17:16 లో " అది నేను చనిపోయే స్థలము యొక్క లోతుల్లోకి వెళ్తుందా?..."

కాబట్టి మరలా నేను చూసినది అంతా కూడా వాక్యములో ఉన్నది. యెషయ 14:19 లో రాళ్ళ గురించి చెప్పబడినది.

నన్ను నేను బందిఖానాలో చూసుకున్నాను మరియు అక్కడ ఆ 4 జీవులు కూడా ఉన్నవి. నన్ను నేను అప్పుడు బందిఖానాలో చూసుకున్నాను, మరియు ఈ 4 జీవులు నాతో కూడా ఉన్నవి. ఆ సమయము లో అవి దెయ్యములు అని నాకు తెలియదు. ఎందుకంటే నేను అక్కడికి రక్షింపబడని వ్యక్తిగా వెళ్ళాను. నేను ఒక క్రైస్తవుడిని అని దేవుడు నా మెదడులో నుండి తీసివేసాడు. ఎందుకో నాకు అప్పుడు తెలీదు కానీ దేవుడు నాకు అక్కడినుండి వచ్చేటప్పుడు వివరించి చెప్పాడు. ఈ జీవులని చూసి నాకు అప్పుడు అవి దెయ్యములు అని తెలియలేదు కానీ అవి విచిత్రముగా ఉన్నవి. అవి 12,13 అడుగుల ఎత్తు ఉన్నవి, మీరు వాటిని చిత్రంలో(వీడియోలో) చూస్తారు. ఈ దయ్యముల గురించి ఒకరు సాక్ష్యం ఇస్తారు. నేను చూసిన అదే దెయ్యమును వారు కూడా చూసారు. కాబట్టి మీరు ఇప్పుడు అది నిజముగా ఎలా ఉంటుందో చూస్తారు. ఈ చిత్రంలో(వీడియోలో) నిజముగా ఆ దెయ్యమును గూర్చి ఒక మంచి బొమ్మ ఉంది. దానిలో ఒక మనిషి ఈడ్చుకుని ఆ బందిఖానా లో పడవేయబడటము చూస్తారు. అది కెన్నెత్ హాగాన్ యొక్క సాక్ష్యము.

ఏదైనా కానివ్వండి దానికి చాలా గీతలు ఉన్నాయి. దాని శరీరమంతా గీతలు, పెద్ద కోరలు, పళ్ళు, అన్నింటా అతుక్కుపోయే పెద్ద పంజాలు, లోతైన కళ్ళతో ఉన్నాయి. అవి చాలా విచిత్రముగా ఉన్నవి. ఇంకొకటి అలా కనిపించలేదు కానీ, దానికి శరీరమంతా పదునైన పలుచటి రేకుల్లాంటి చిన్న రెక్కలు కలిగియుండి, ఒక పెద్ద

భుజముతో మరియు దాని పాదం ఉండవలసిన దానికంటే ఎక్కువగా ఉండి, రూపంలేకుండా, ఇంకొక భుజము పెద్దగా, మరొకటి చిన్నగా మరియు చాలా వింత జీవిలా, భయాతిభయంకరముగా ఉన్నది.

మరియు అవి దేవుడిని దూషించుచున్నవి. ఎల్లప్పుడూ అవి దేవుని శపించుచున్నవి. నాకు - "ఎందుకు అవి దేవుని ఆ విధముగా దూషించుచున్నవి అని? ఎందుకు అవి దేవుని అంతలా ద్వేషించుచున్నవి అని?" ఆశ్చర్యముపేసినది. అప్పుడు వాటి దృష్టి నామీదకు మళ్ళినది, మరియు ఏవిధమైన ద్వేషం దేవుని మీద ఉన్నదో అదే విధమైన ద్వేషం నామీద కూడా ఉన్నదని నాకు అనిపించింది. నాకు -"ఎందుకు అవి నన్ను ఇంతలా ద్వేషించుచున్నవి? నేనే వాటికి ఎటువంటి హాని చెయ్యలేదు కదా?" అని అనిపించింది. అవి నన్ను ఎంతలా ద్వేషించుచున్నవి అంటే, నేను ఎప్పుడూ భూమి మీద అంత ద్వేషమును చూడలేదు, అది ఒక మనిషి ద్వేషించే దానికన్నా కూడా ఊహకి అందని ఎక్కువ ద్వేషం. నన్ను అవి బాగా ద్వేషించినవి, మరియు నాకు తెలుసు వాటిని కేవలము నన్ను శోధించడానికే అవి అక్కడ నియమింపబడినవి.



నేను కొన్ని విషయాలు చెప్పబోతున్నను, అవి నాకు ఎలా తెలుసు అనే సంగతి నాకు తెలియదు. నరకములో మన జ్ఞానము/బుద్ధి చాలా చురుకుగా తీక్షణముగా ఉంటాయి. మీ దేహముకు ఉన్న క్షున్నమైన జ్ఞానము/బుద్ధి కంటే ఇంకా ఎక్కువగా ఉంటుంది. నాకు దూరములు తెలుస్తున్నవి, నాకు సమయము గురించి తెలుస్తున్నది, ఇప్పటికంటే అక్కడ ఇంకా చాలా చాలా క్షున్నముగ తెలుస్తున్నది. వాటిని కేవలము ఆ చోట నన్ను ఎల్లప్పటికీ శోధించడానికే అవి అక్కడ నియమింపబడినవి అని నాకు తెలుసు.

నేను ఆ కారాగారంలో కిందపడియుంటిని మరియు నాకు కొంచెము కూడా శక్తి లేకుండా ఉంది. "నేను ఎందుకు అసలు కదలలేకపోతున్నాను? ఏమి జరిగింది నాకు?" అని నాకు ఆశ్చర్యముపేసినది. నాకు లేవటానికి శక్తి లేదనియు, ఇంకా ఎటువంటి సహాయములేక పడియుంటిని అని నాకు తెలుస్తుంది. ఒక దెయ్యము నన్ను లాగి పట్టుకుని గోడకిపేసి ఒక గాజుపెంకువలె పడవేసినది. వాడు నన్ను ఒక గాజువలె పడవేసినాడు. నేను

అంత తేలికగా, వాడు అంత బలమును కలిగియున్నాడు. మరియు గోడకి విసిరేసినాక, అప్పుడు నా శరీరములోని ప్రతి ఎముక విరిగిపోయింది. నాకు బాగా నొప్పివేసింది. నేను ఆ నేల మీద పడిపోయి కృపకోసం ఏడుస్తూ ఉన్నాను.కాని ఈ జంతువులకు కొంచెము కృప కూడా లేదు, అచ్చముగా కాస్త కృప కూడా లేదు.

ఒకటి నన్ను ఎత్తి పట్టుకుంటే ఇంకొకటి తన పదునైన పంజాలతో నా శరీరాన్ని చీల్చివేసినది. అది అలా చీల్చివేసినది. దేవుడు సృష్టించిన ఈ అద్భుతమైన దేహం మీద ఎటువంటి కనికరముకూడా లేకుండా చీల్చివేసినది. నామీద దానికి చాలా తీవ్రమైన ద్వేషమున్నది. నాకు ఎంతలా ఆశర్యమువేసినది అంటే "నేను ఎందుకు ఇంకా బ్రతికేయుంటిని? ఇలాంటి దేహంతో ఎలా బ్రతకగలుగుతున్నాను? నేను ఇంకా ఎందుకు చావలేదో బోధపడుటలేదు? నా శరీర మాంసము దారపుపోగులవలె అక్కడ వ్రేలడుతున్నవి. అక్కడ అస్సలు రక్తము లేదు. ఒక్క వ్రేలాడుతున్న మాంసము మాత్రమే ఉన్నది. ఎందుకంటే జీవము రక్తములోనే ఉన్నది కాబట్టి మరియు నరకములో జీవము లేదు కాబట్టి. మరియు నరకములో నీరు కూడా లేదు.

యెషయా 14:9-10 లో ఈ విధంగా చెప్పబడియున్నది- “నీవు ప్రవేశించుచుండగానే నిన్ను ఎదుర్కొనుటకై క్రింద పాతాళము నీ విషయమై కలవరపడుచున్నది. అది నిన్ను చూచి ప్రేతలను రేపుచున్నది భూమిలో పుట్టిన సమస్త శూరులను జనముల రాజుల నందరినివారి వారి సింహాసనములమీదనుండి లేపుచున్నది. వారందరు నిన్ను చూచినీవును మావలె బలహీనుడ వైతివా? నీవును మాబోటివాడవైతివా? అందురు”.

కీర్తనలు 88:4 లో " సమాధిలోనికి దిగువారిలో నేనొకనిగా ఎంచబడితిని. నేను త్రాణలేనివానివలె అయితిని ".

దెయ్యమునకు బలమున్నదని మనము ఎరిగియుంటిమి. ఒక దెయ్యముపట్టినమనిషి స్మశానములో పరిగెడుతున్నాడని లేఖనల్లో వ్రాసియున్నది. అది ఈ విధముగా చెప్పుచున్నది:

మార్కు సువార్త 5:1-4 - "వారాసముద్రమునకు అద్దరినున్న గెరాసేనుల దేశమునకు వచ్చిరి. ఆయన దోనె దిగగానే, అపవిత్రాత్మ పట్టినవాడొకడు సమాధులలోనుండి వచ్చి, ఆయన కెదురు పడెను. వాడు సమాధులలో వాసము చేసెడివాడు, సంకెళ్లతోనైనను ఎవడును వాని బంధింప లేకపోయెను. పలుమారు వాని కాళ్లకును చేతులకును సంకెళ్లు వేసి బంధించినను, వాడు ఆ చేతిసంకెళ్లు తెంపి, కాలిసంకెళ్లను తుత్తునియలుగా చేసెను గనుక ఎవడును వానిని సాధు పరచలేకపోయెను”.

వారు అతనిని కట్టి ఉంచలేక పోయారు; అతను గొలుసులను ముక్కలుగా తెంచిపడేసాడు. తను కేవలము దెయ్యముయొక్క బలము కలిగిన వ్యక్తి మాత్రమే. నాకు అర్థమయినది ఏమిటంటే, ఈ దెయ్యములు మనిషికంటే 1000 రెట్లు ఎక్కువగా బలము కలిగి ఉన్నవి. కాబట్టి నాకు సామాన్యమైన బలము ఉన్నా కూడా వాటితో పోరాడేవాడిని కాదు. కాబట్టి నేను వాటి కృప కోసం ఎదురుచూస్తున్నాను, కాని అది వాటికి కొంచెం కూడా లేదు. నరకములో నీ జీవితాన్ని దెయ్యములు పాలిస్తాయి.

అవి ఉపయోగించే దుర్భాష, దేవుని దూషించడము, యెహెజ్కేలు22-26 లో ఈ విధంగా వ్రాయబడియున్నది - "దాని యాజకులు నా ధర్మశాస్త్రమును నిరాక రించుదురు, నాకు ప్రతిష్ఠితములగు వస్తువులను అపవిత్ర పరచుదురు, ప్రతిష్ఠితమైనదానికిని సాధారణమైనదానికిని భేదమెంచరు, పవిత్రమేదో అపవిత్రమేదో తెలిసికొను టకు జనులకు నేర్పరు, నేను విధించిన విశ్రాంతిదినములను ఆచరింపరు, వారి మధ్య నేను దూషింపబడుచున్నాను".

దుర్భాషలాడుట, తక్కువ చేసి మాట్లాడుట, దూషించటం.

అవి నన్ను శోధించే విధానము, ద్వితియోపదేశకాండము 32: 22-24-" నా కోపాగ్ని రగులుకొనును పాతాళాగాధమువరకు అది దహించును అది భూమిని దాని పంటను కాల్చును పర్వతముల పునాదులను రవలబెట్టును.వారికి ఆపదలను విస్తరింపజేసెదను వారిమీద నా బాణములన్నిటిని వేసెదను.వారు కరవుచేత క్షీణించుదురు మంటచేతను క్రూరమైన హత్యచేతను హరించి పోవు దురు బురదలో ప్రాకు పాముల విషమును మృగముల కోరలను వారిమీదికి రప్పించెదను".

కాబట్టి మృగాల కోరలు మీమీద ఉంటాయి.

2 సమూయేలు 22:6 చెప్తుంది - "పాతాళపాశములు నన్ను అరికట్టగను మరణపు ఉరులు నన్ను ఆవరించగను! "

మరియు మీకా 3:2 లో- "అయినను మేలు నసహ్యించుకొని కీడుచేయ నిష్టపడు దురు, నా జనుల చర్మము ఊడదీసి వారి యెముకలమీది మాంసము చీల్చుచుందురు!".

అదే వారు యూదులకు చేసారు. అది మామూలుగానే ఉంది. కానీ ఆ ఆలోచన వారికి ఎక్కడ నుండి వచ్చినది? నరకమునుండి వచ్చినది. అదీ మరి ఆ దెయ్యములు చేయుచున్నవి!.

మరి కృపయు? అది కేవలము స్వర్గములోనే ఉన్నది. అది కేవలము దేవుని నుండే వస్తుంది. దెయ్యమునకు కృప గూర్చి ఎటువంటి జ్ఞానము లేదు. అవి దానికి పూర్తిగా వ్యతిరేకము.

కీర్తనలు 36:5 -"యెహోవా, నీ నిజమయిన ప్రేమ ఆకాశములకంటే ఉన్నతమైనది, నీ నమ్మకత్వం మేఘులకంటే ఉన్నతం"

అది ఖచ్చితముగా నరకములో అయతే లేదు. మరియు కీర్తనలు 74:20 చెప్తుంది -"లోకములోనున్న చీకటిగల చోటులు బలాత్కారుల నివాసములతో నిండియున్నవి. కాగా నిబంధనను జ్ఞాపకము చేసికొనుము".

అది చాలా క్రూరమయిన,భయంకరమైన, దారుణమైన భరించవలసిన చోటు. నువ్వు వీటన్నిటిని భరించవలసిందే.

దేవుడు మానవజాతిని అన్నిటికంటే గొప్పదిగా చేసి, దెయ్యముజాతిని అన్నిటికంటే తక్కువజాతిలా చేసాడు. మనుషులుగా, మనము జీవించడానికి చాల కష్టపడతాము, మనల్ని మనము మెరుగుపరుచుకుంటాము, చదువుకుంటాము. కానీ నరకములో, మీ జీవితమును దెయ్యములు పరిపాలిస్తాయి. ఈ జీవులకు సున్నా జ్ఞానము ఉంటుంది, ఏమాత్రము విజ్ఞానములేని జీవులు. వాటికి తెలిసినదల్లా దేవుని ద్వేషించుట, నిన్ను ద్వేషించుట మరియు శోధించుట. మరియు అవి నీ జీవితమును పాలిస్తాయి, నువ్వు ఏమీకూడా చెయ్యలేవు.

లేఖనాలు, మీరు భరించవలసిన దుస్థితి గూర్చి యెషయ 5:14-15 లో ఈ విధముగా చెప్తున్నవి - "అందుచేతనే పాతాళము గొప్ప ఆశ పెట్టుకొని అపరి మితముగా తన నోరు తెరచుచున్నది వారిలో ఘనులును సామాన్యులును ఘోషచేయువారును హర్షించువారును పడిపోవుదురు. అల్పులు అణగద్రొక్క బడుదురు ఘనులు తగ్గింపబడుదురు గర్విష్ఠుల చూపు తగ్గును ".

యెషయ :57:9-16 లో ఈ విధముగా వ్రాయబడియున్నది –"నీవు తైలము తీసికొని రాజునొద్దకు పోతివి పరిమళ ద్రవ్యములను విస్తారముగా తీసికొని నీ రాయబారులను దూరమునకు పంపితివి పాతాళమంత లోతుగా నీవు లొంగితివి.

నీ దూరప్రయాణముచేత నీవు ప్రయాసపడినను అది అసాధ్యమని నీవనుకొనలేదు నీవు బలము తెచ్చుకొంటిని గనుక నీవు సొమ్మసిల్లలేదు.

ఎవనికి జడిసి భయపడినందున ఆ సంగతి మనస్కరింపకపోతివి? నీవు కల్లలాడి నన్ను జ్ఞాపకము చేసికొనకపోతివి బహుకాలమునుండి నేను మౌనముగానుండినందు ననే గదా నీవు నాకు భయపడుట లేదు?.

నీ నీతి యెంతో నేనే తెలియజేసెదను, నీ క్రియలు నీకు నిష్ప్రయోజనములగును.

నీవు మొఱ్ఱపెట్టునప్పుడు నీ విగ్రహముల గుంపు నిన్ను తప్పించునేమో గాలి వాటినన్నిటిని ఎగరగొట్టును గదా? ఒకడు ఊపిరి విడిచినమాత్రమున అవియన్నియు కొట్టుకొనిపోవును నన్ను నమ్ముకొనువారు దేశమును స్వతంత్రించు కొందురు నా పరిశుద్ధ పర్వతమును స్వాధీనపరచుకొందురు.

ఎత్తుచేయుడి ఎత్తుచేయుడి త్రోవను సిద్ధపరచుడి, అడ్డు చేయుదానిని నా జనుల మార్గములోనుండి తీసివేయుడి అని ఆయన ఆజ్ఞ ఇచ్చుచున్నాడు.

మహా ఘనుడును మహోన్నతుడును పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో నివసించు వాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగలవారియొద్దను దీనమనస్సుగలవారియొద్దను నివసించుచున్నాను.

నేను నిత్యము పోరాడువాడను కాను ఎల్లప్పుడును కోపించువాడను కాను ఆలాగుండినయెడల నా మూలముగా జీవాత్మ క్షీణిం చును నేను పుట్టించిన నరులు క్షీణించిపోవుదురు".

యెహెజ్కేలు 32:24 లో - "అక్కడ ఏలామును దాని సమూహమును సమాధిచుట్టు నున్నవి; అందరును కత్తిపాలై చచ్చిరి; వారు సజీవులలోకములో భయంకరులైనవారు, వారు సున్నతిలేనివారై పాతాళములోనికి దిగిపోయిరి, గోతిలోనికి దిగిపోయినవారితో కూడ వారు అవమానము నొందుదురు".

ఇలా వెళ్తూనే ఉంటుంది. మీ జీవితము ఇటువంటి కనీస దయ/కృప లేని జీవులచేత నడిపింపబడతము భయంకరము.

(చీకటి మరియు నరకములో అరుపులు)

నేను క్రిందపడియుంటిని మరియు ఆ గది చీకటిగా, కారు చీకటిగాయున్నది. అనగా, ఎటువంటి చీకటి అంటే, నేను ఎప్పుడూ ఇంతకుమునుపు చూడనంత చీకటి అది. నేను గుహల్లోకి, ఆరిజోన లోని ఇనుప ఖనిజాల్లోకి కూడా వెళ్ళాను. అక్కడ మీరు ఊహించలేనంత చీకటిగా ఉంటుంది. నేను అక్కడ ప్రాకటానికి ప్రయత్నించి, అక్కడ ఉన్నవారి సహాయంతో బయటపడగాలిగాను. అక్కడ ద్వారం ఎక్కడ ఉన్నదో నాకు గుర్తుంది కనుక నేను అక్కడికి ప్రాకి, ఆ గదిలో నుండి బయటపడగాలిగాను. నేను ఒక దిక్కుకి చూసాను, అంతా చీకటిగా ఉన్నది, కేవలము అరుపులు మాత్రమే వినిపిస్తున్నాయి, కొన్ని వేలకోట్లమంది అరుపులు అక్కడ వినిపిస్తున్నాయి. అక్కడ వేలకోట్లమంది ఉన్నారని నాకు తెలుసు మరియు ఆ అరుపులు చాలా గట్టిగ ఉన్నవి. ఇంతకుముందు మీరు ఎవరినా అరవడం వినియుంటే ఆ అరుపులు చాలా చిరాకుగా ఉంటాయి. అయితే, మీరు కొన్ని వేలకోట్ల మంది అరుపులు వింటే, అవి మీ మెదడుని ఎంతలా దెబ్బతీస్తాయో మీరు ఊహించవచ్చు. మీరు వాటిని తట్టుకోలేరు. మీరు మీ చెవులను గట్టిగ పట్టుకుని ఉన్నాకూడా అవి చెవి లోపలికి గట్టి శబ్దంతో వెళ్తాయి. మీరు వాటినుండి తప్పించుకోలేరు.

మరియు మీలో ఉండే భయము నమ్మసఖ్యము కానిది. భయము అన్నిటిమీదా అధికారంచెలాయిస్తుంది. అక్కడ దేవుని సన్నిధి ఉండదు కనుక మీరు, ఆ చీకటిని, భయాన్ని, శోధనని భరించవలసిందే. మీరు అక్కడ ఏమీ చూడలేరు, మీ మీదకు ఏమి వస్తుందో కూడా చూడలేరు. లేఖనాలు ఈ చీకటి గురించి కీర్తనలు 88:6 లో ఈ విధముగా చెప్తున్నవి -" అగాధమైన గుంటలోను చీకటిగల చోట్లలోను అగాధ జలములలోను నీవు నన్ను పరుండబెట్టి యున్నావు ".

ప్రకటనలు 16:10 -" అయిదవ దూత తన పాత్రను ఆ క్రూరమృగము యొక్క సింహాసనముమీద కుమ్మరింపగా, దాని రాజ్యము చీకటి కమ్మెను; మనుష్యులు తమకు కలిగిన వేదననుబట్టి తమ నాలుకలు కరచుకొ".

యూద 1:13 -" తమ అవమానమను నురుగు వెళ్ల గ్రక్కువారై, సముద్రముయొక్క ప్రచండమైన అలలుగాను, మార్గము తప్పితిరుగు చుక్కలుగాను ఉన్నారు; వారికొరకు గాఢాంధకారము నిరంతరము భద్రము చేయబడి యున్నది".

మరియు చీకటి అనుభవము గురించి నిర్గమకాండము 10:21 లో ఈవిధముగా చూపించబడినది- "అందుకు యెహోవా మోషేతోఆకాశముపైపు నీ చెయ్యి చాపుము. ఐగుప్తుదేశముమీద చీకటి చేతికి తెలియునంత చిక్కని చీకటి కమ్మునని నెను".

మీరు ఈ చీకటిని అనుభవించగలరు.

(నరకము లో భయము)

భయము, చాలా శక్తివంతమైనది, మిమ్మును పట్టుకుంటుంది. మీరు ఇంతకుమునుపు ఎప్పుడైనా భయము కలిగించే చిత్రాలు(వీడియో) చూసిఉంటే, ఆ భయము, మీ గొంతులోనుండి ఎగిరిపడుతుంది, మీరు ఆ భయాన్ని తీస్కుని, ఒక 1000 సార్లు చేసి చూస్తే, ఆ భయముతో మీరు అక్కడ ఎల్లప్పుడూ ఉండాలి. నాకు భయము గూర్చి కాస్త తెలుసు. నాకు బాగా గుర్తుంది, నేను నా యవ్వనంలో, నేను అప్పట్లో బాగా వెతికేవాడిని. నేను యవ్వనప్రయం లో ఉన్నప్పుడు, కోకో ఫ్లోరిడాకి పని చేశాను, మరియు ఒక షార్క్(చేప పేరు) మంద పెద్ద గుంపుగా నామీదకు వచ్చింది. మరియు ఒక 9 అడుగుల పెద్ద చేప(టైగర్ షార్క్), నాదగ్గరకు వచ్చి నా కాలికి తొడుక్కున్న బోర్డుని సగం వరకు లాక్కున్నది. అది నా కాలు ద్వారా నన్ను కిందకి లాగింది. నా కాలు ఆ పెద్దచేప నోటిలో ఉన్నది. నేను అప్పుడు క్రైస్తవుడిని కాదు. అప్పటికి నేను రక్షింపబడలేదు కూడా. కానీ అప్పుడు ఒక్కసారిగా అది నన్ను వదిలేసినది. నాకు తెలుసు అప్పుడు దేవుడు ఆ పెద్దచేప యొక్క నోరు తెరిచాడు. కానీ కొన్ని క్షణాలు, నీలో వచ్చే ఆ భయము చెప్పలేనిది. మీరు ఎప్పుడైనా దాని కోరలు చూసారంటే, అక్కడ ఉన్న భయము ముందు ఆ భయము, అస్సలు పనికిరాదు. ఆ భయము చాలా భయంకరమైనది. నా ప్రక్కన ఉన్న ఒక అబ్బాయి, నాకు కొంచెము దూరంలోనే ఉన్నాడు, ఆ పెద్దచేప, అతని కాలు లాక్కున్నది. అప్పుడు అందరు కలిసి అతనిని పైకి లాగారు కానీ, అతడు అంతటా గాయాలతో, ఒక కాలు లేకుండా , అరుస్తూ బయటికి వచ్చాడు. కాబట్టి నాకు భయము అంటే ఏంటో అర్ధమయింది. కానీ ఆ భయము నరకములోని భయముముందు ఏమాత్రము పనికిరాదు. అస్సలు ఎంతమాత్రము కూడా పోల్చుకోలేనిది. ఆ పెద్దచేప ముట్టడించినపుడు వేసిన భయము భూమిమీద అన్నింటికంటే పెద్దదైన భయము అని నాకు అనిపించినది.

కాబట్టి ఇవియన్నియు కూడా కొన్ని మనము నరకములో భరించవలసినది. యెషయ 24:17 లో ఈ విధముగా చెప్పబడుచున్నది -" భూనివాసీ, నీమీదికి భయము వచ్చెను గుంటయు ఉరియు నీకు తటస్థించెను ".

టెడ్ కొప్పెల్, ఒకటిన్నర సంవత్సరం ముందు "నైట్ లైన్ " అనే దాని మీద భాషిస్తూ, తను, మన దేశాము లోని కొంతమంది ఖైదీలను కలిసి, అక్కడ ఒక రాత్రి గడిపారు. అక్కడ వారు ఎంత పెద్దగా అరుస్తున్నారు అంటే, ఆయన నమ్మలేకపోయారు, వాళ్ళు, వాళ్ళ ఊపిరితిత్తుల నుండి గట్టిగ అరుస్తున్నారు. దానివలన ఆయన అక్కడ నిద్రపోలేకపోయారు. వాళ్ళు అక్కడ ఆపకుండా గట్టిగా ఏడవడం వలన, అయన అదిరిపోయారని టీవీ లో చెప్పారు. దీనిబట్టి, భూమి మీద ఉండే కారాగారములో ఉండే ఖైదీలు కూడా, నరకములో అరుస్తున్నంత గట్టిగ అరుస్తారు. యోబు 18:14 లో మనిషి చేసే దుష్ట చేష్టల చేత, దేవునిచేత తిరస్కరింపబాడతారు..

"వారి ఆశ్రయమైన వారి గుడారములోనుండి పెరికివేయబడుదురువారు భీకరుడగు రాజునొద్దకు కొనిపోబడుదురు".

దెయ్యము ఖచితముగా భయములకు రారాజు.

(నిర్మానుష్య మైన నరకము)

నేను ఆ బందిఖానా బయట ఉండి, ఒక దిక్కుకి చూసాను. నేను ఆ వైపు చూస్తుండగా, పది మైళ్ళ దూరంలో అగ్ని జ్వాలలు చూసాను. నాకు తెలుసు అది పది మైళ్ళ దూరమని. మరియు ఒక అగ్నిగుండము, 3 మైళ్ళ దూరంలో ఉంది. దాని అగ్ని జ్వాలలు, ఆకాశపు అంచుల్ని తాకుతున్నట్లు ఉండగా నాకు కొంతమేరకు నరకము లోని భాగము కనిపించినది.

అక్కడ దట్టమయిన చీకటి ఎంతటి వేలుగునయినా తినేస్తుంది. కానీ ఆకశాపు అంచులను చూడడానికి సరిపడేంత వెలుగు ఉంది. అక్కడ అంతా మట్టిరంగులోనూ, నిర్మానుష్యముగానూ ఉంది. అనగా, ఒక్క పచ్చని ఆకు, జీవాన్ని ఇచ్చే ఏవిధమయిన ఒక రాయి, నల్లని మేఘాలు మరియు ధూళి కూడా ఆకాశాపు వెలుగులో లేదు. ఆ అగ్నిజ్వాలలు చాలా ఎత్తుగా ఉన్నవి. అందుకే నేను వాటిని చూడగలిగాను. ఓ లేఖనము ద్వితీయోపదేశకాండము 29:23 లో ఇలా చెప్తుంది:

"వారు, యెహోవా తన కోపోద్రేకముచేత నశింపజేసిన సొదొమ గొమొఱ్ఱా అద్మా సెబోయీములవలె ఆ సమస్త దేశమును గంధకము చేతను ఉప్పుచేతను చెడిపోయి, విత్తబడకయు దానిలో ఏదియు బుట్టకయు దానిలో ఏ కూరయు మొలవకయు ఉండుట చూచి"

నరకములో అస్సలు జీవము ఉండదు. జీవములేని లోకములో ఉండుట బహు విచిత్రముగా ఉంటుంది. ఇక్కడ మనము, చెట్లను, స్వచ్ఛమైన గాలిని ఆశ్వాదిస్తూ ఆనందిస్తాము. కాని అక్కడ పూర్తిగా అన్ని చచ్చిపోయినవే.

(వేడి)

అక్కడ వేడి తీవ్రముగా ఉంటుంది. మీరు దీనిని కూడా ద్వితీయోపదేశకాండము 32:24 లో వివరించవచ్చు.

"వారు కరవుచేత క్షీణించుదురు మంటచేతను క్రూరమైన హత్యచేతను హరించి పోవు దురు ఋరదలో ప్రాకు పాముల విషమును మృగముల కోరలను వారిమీదికి రప్పించెదను ".

యూద 1:7 లో "ఆ ప్రకారముగానే సొదొమ గొమొఱ్ఱాలును వాటి చుట్టుపట్లనున్న పట్టణ ములును వీరివలెనే వ్యభిచారము చేయుచు, పరశరీరాను సారులైనందున నిత్యాగ్ని దండన అనుభవించుచు దృష్టాంత ముగా ఉంచబడెను".

కీర్తనలు 11:6 లో- "దుష్టులమీద ఆయన ఉరులు కురిపించును అగ్ని గంధకములును వడగాలియువారికి పానీయభాగమగును".

ఇదీ నరకములో జరగేది. అక్కడ చాలా వేడిగా ఉంటుంది. ఇవన్నీ మిమ్మల్ని చంపేయాలి కాని మీరు చావరు! మీరు ఇవన్నిటిని భరిస్తూ ఉండాలి. నాకు అక్కడనుండి, ఆ అరుపుల నుండి వెళ్ళిపోయి ప్రశాంతంగా ఉండాలి అనిపించింది. ఎలా అంటే మీరు రోజంతా ఎంతో కష్టపడి, మీ ఇంటికి వెళ్ళాలనుకున్నప్పుడు, మీరు ప్రశాంతతని కోరుకుంటారు. కాని అక్కడ, శోధన, అరుపులు ఉంటాయి మరియు మీరు వాటినుండి ఎప్పటికీ కూడా తప్పించుకోలేరు. ఎప్పటికి కూడా. యెషయా 57:21 లో ఈ విధముగా చెప్పబడియున్నది -" దుష్టులకు నెమ్మదియుండదని నా దేవుడు సెలవిచ్చు చున్నాడు ".

మీరు భరించవలసిన ఇంకొక విషయము ఏమిటంటే, అక్కడ మీరు దిగంబరులయి ఉందురు. సిగ్గుచేటు! యెహేజ్కేలు 32:24 లో గొయ్యిలో అవమానము గురించి మాట్లాడుతుంది." అక్కడ ఏలామును దాని సమూహమును సమాధిచుట్టు నున్నవి; అందరును కత్తిపాలై చచ్చిరి; వారు సజీవులలోకములో భయంకరులైనవారు, వారు సున్నతిలేనివారై పాతాళములోనికి దిగిపోయిరి, గోతిలోనికి దిగిపోయినవారితో కూడ వారు అవమానము నొందుదురు".

మరియు యోబు 26:6 లో "ఆయన దృష్టికి పాతాళము తెరువబడియున్నదినాశనకూపము బట్టబయలుగా నున్నది".

దాని అర్థము, దేవుడు నరకములోనికి చూడగలడు, మరియు తను కనిపెట్టగలడు కూడా. కాబట్టి అక్కడ దిగంబరులయి ఉండుట అనేది, మీరు గమనించాల్సిన ఇంకొక విషయము.

(ఎండుట)

నరకములో అస్సలు నీరు అనేదే ఉండాది. అక్కడ గాలిలో తేమ ఉండదు మరియు ఏవిధమయిన నీరు కూడా ఉండదు. అక్కడ చాలా ఎండిపోయి ఉంటుంది. మీకు ఒక్క చుక్క నీరు కూడా లభించదు. ఒక్క చుక్క నీరు కోసం మీరు తహతహలాడిపోతారు. లూకా సువార్త 16: 23-24 చెప్తున్నవి- "అప్పుడతడు పాతాళములో బాధపడుచు, కన్నులెత్తి దూరమునుండి అబ్రాహామును అతని రొమ్మున (ఆనుకొనియున్న) లాజరును చూచి, తండ్రివైన అబ్రాహామా, నాయందు కనికర పడి, తన వ్రేలికొనను--నీళ్లలోముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము; నేను ఈ అగ్నిజ్వాలలో యాతనపడు చున్నానని కేకలువేసి".

అబ్రహాము,"కుమారుడా గుర్తుంచుకో" అని చెప్పి, తన సహోదరుల గూర్చి చెప్పసాగాడు. అతడు, తనను తన చేతి వేలి అంచుతో ఒక్క చుక్క నీటిని తడిపి, తనకు ఒక్క చుక్క నీటిని ఇవ్వమని కోరాడు. ఆ ఒక్క చుక్క నీరు ఎంతో పవిత్రమయి ఉంటుంది, కానీ అక్కడ ఆ ఒక్క చుక్క నీరు కూడా దొరకదు. మీ నోరు ఎంతలా ఎండిపోయి ఉంటుంది అనేది మీరు అస్సలు ఊహించలేరు.  మీరు మరణపు లోయలలో, నోటిలో దూదిని పెట్టుకుని పరిగెడుతూ, అక్కడే ఉండి, ఇంకా అలానే రోజులతరబడి పరిగెడుతుంటే, ఎండిపోయి, నీరు కోసం తపించిపోయి, ఒక్క చుక్క నీరు కూడా లేకుండా ఉండడమనేదిఎలా ఉంటుందో మీరు ఊహించుకోండి.

లేఖనాలు నాకు కనుపరిచినది ఇంకొకటి ఏమిటంటే, పరలోకమునకు, నరకమునకు చాలా దూరము ఉన్నదని మనము ఎరిగేయుంటిమి. ఇక్కడ ఈ ధనవంతుడు, అబ్రహామును దూరం నుండి చూసాడు. సామాన్యంగా మాట్లాడుకుంటే, లజారసును, అబ్రహామును అతడు ఎలా గుర్తుపట్టగలడు?. మొట్టమొదటిగా, అతడు, అబ్రహామును అస్సలు చూడనే లేదు మరియు అంత దూరమునుండి వారెవరో తెలుసుకూవడానికి ఆస్కారమే లేదు. కానీ మీరు నరకములో ఉన్నప్పుడు కొన్ని విషయములు మీకు స్పష్టముగా తెలుస్తాయి. మీకు అర్థమయి ఉంటుంది, ఇంతకుముందు ఏమేమి, నేను మీకు చెప్పినప్పుడు, ఎంత దూరంలో ఉన్నవి, ఇంకా ఎక్కడివరకు ఉన్నవి అని.

అప్పుడు ఒక దెయ్యము నన్ను వెనుకకు లాగి కారాగారంలో పడేసి, దేనిగురించి ఐతే, నేను మాట్లాడడానికి అసహ్యించుకుంటానో , మళ్లీ అదేవిధముగా శోధించడం మొదలుపెట్టింది, నేను ఎందుకు ఇష్టపడను అంటే, మళ్లీ ఆ శోధన అనుభవించడం నాకు ఇష్టములేదు. అది నా కపాలమును గట్టిగ నొక్కేస్తుంది. ఒక దెయ్యము నన్ను లాగి నా పుర్రెను పట్టుకుని, గట్టిగ ఒత్తిపట్టి పిండేయడానికి ప్రయత్నించినది. నేను గట్టిగ అరుస్తూ,

కనికరము కోసం ఎదురుచూస్తున్నాను. కానీ కొంచెము కూడా దయ లేదు! ఆ సమయములో నా చెయ్యి, కాలు తీసుకుని, వాటిని నిర్దాక్షణ్యంగా చీల్చేయాలని చూసాయి. నాకు అప్పుడు ," నేను దీన్ని భరించలేను! దీన్ని భరించలేను!" అని అనిపించినది.

(ఆ తరువాత లోయలో)

ఒక్కసారిగా, ఏదో నన్ను పక్కకు లాగి, ఆ బందిఖానాలో బయటకు తీసినది. అది దేవుడే అని నాకు తెలుసు కానీ, అప్పుడు మాత్రము దేవుడని తెలియలేదు. నేను అక్కడ రక్షింపబడని వ్యక్తిగా ఉన్నాను కనుక, నాకు ఈ విషయాలు ఏమి తెలియవు. నేను దేవుని అస్సలు ఎరుగను. నేను ఇంతకుముందు చూసిన అగ్ని ప్రక్కగా నేను ఉంచబడితిని. నేను ఆ గొయ్యి ప్రక్కన నిలబడియున్నాను. నేను ఒక పెద్ద గుహ లాంటి దాని క్రింద ఉంటిని,దానికి ఒక పెద్ద గొట్టంలాంటి దారియున్నది.

ఆ మండేటువంటి జ్వాల ప్రక్కన నిలబడి, ఆ జ్వాల వెలుగులో నేను కొన్ని దేహములను చూసాను, అవి ఆ మంటల్లో కాలిపోతూ బిగ్గరగా అరుస్తూ దయచూపమని అడుగుచున్నవి! నాకు తెలిసి నేను అక్కడకి వెళ్ళాలనుకోలేదు. అప్పటికే నేను అనుభవించిన నొప్పి ఎంతో భయంకరమైనది మరియు ఇంకా ఆ మంటలలోని వేడి అనేది ఇంకా దారుణము. ఆ జనములు బయటకి పంపమని వేడుకోనుచున్నారు.

ఆ గుండము చుట్టుతా,ఆ పెద్ద పెద్ద జీవులు ఉన్నవి. మరియు, ఎవరరైనా బయటకి వెళ్లామని పైకి ప్రాకుతున్నప్పుడు, అవి వారిని బయటకి వదలకుండా పట్టి కిందకి లాగి మరల ఆ అగ్నిగుండములో వేస్తున్నాయి. "ఈ చోటు చాలా భయంకరముగా ఉన్నది. చాలా అంటే చాలా భయంకరముగా ఉన్నది" అని నేను అనుకుంటిని.

ఇవన్నీ కూడా ఒకే సమయములో జరుగుతున్నవి. మీరు దప్పిక గొనియుంటారు, ఆకలి గొనియుంటారు, అలసిపోయియుంటారు. మీరు నిద్రించడానికి నరకములో ఆస్కారమే ఉండదు. మీకు ఇక్కడ నిద్ర కావలసినట్లే నరకములో కూడా నిద్రపోవాలని అనుకుంటారు. ప్రకటన గ్రంథము 14:11 చెప్తుంది - "వారి బాధసంబంధమైన పొగ యుగయుగములు లేచును; ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని నమస్కారముచేయువారును, దాని పేరుగల ముద్ర ఎవడైనను వేయించుకొనినయెడల వాడును రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారై యుందురు".

మీకు నిద్ర అనేది దొరకదు. మీకు అస్సలు నిద్ర అనేదే లేకపోతే ఎలా ఉంటుందో ఊహించండి.

నీరు గురుంచి జెకర్యా 9:11- "మరియు నీవు చేసిన నిబంధన రక్తమునుబట్టి తాము పడిన నీరులేని గోతిలోనుండి చెరపట్టబడిన నీవారిని నేను విడిపించెదను".

నరకములో నీరు అస్సలు ఉండదు.

నరకము, సరిగ్గా భూమి మధ్యలోయున్నదని నాకు తెలుసు. అది భూమికి 3700 మైళ్ళ లోతులో ఈ నరకము ఉన్నదని నాకు తెలిసింది. భూమియొక్క విశాలత 8000 చదరపు కొలత ఉంటుంది అని మనకు తెలిసిందే కదా. నేను 3700 మైళ్ళ లోతులోయుంటిని. ఎఫెసీయులు 4:9 లో, యేసు, భూమియొక్క లోతైన మార్గములకు వెళ్ళారని చెప్తుంది.

సంఖ్యాకాండము 16:32 చెప్తుంది, "భూమి తన నోరు తెరచి వారిని వారి కుటుంబములను కోరహు సంబంధు లందరిని వారి సమస్త సంపాద్యమును మింగివేసెను."

అక్కడ ఉన్నది నరకమనేది. తరువాత, నరకము, మరణము, అగ్నియొక్క సరస్సు లోనికి పదవేయబడి, చీకటిని పొరద్రోలుతుంది. కానీ అది దేవుని తీర్పు దినము తరవాత మాత్రమే. ఇప్పటికి మాత్రము, నరకము భూమిలోనేయున్నది.

(దెయ్యములు)

నేను అగ్నిగుండము ప్రక్కనయుండి, ఈ దయ్యములు, ఆ గుండము చుట్టూరయుండుట నేను చూచితిని. అవి, అన్ని ప్రమాణాల్లోను, వివిధ ఆకరములలోనూ, అసహ్యమైన జీవులుగాయున్నవి. మీరు ఊహించుకోవచ్చు. అవి మెలితిరిగియున్నవి, కొన్ని పెద్దగా, కొన్ని చిన్నగా ఉన్నవి. అవి చాలా పెద్ద సాలిపురుగులవలె, (5 అడుగుల ఎత్తు), ఎలుకలవలె, సర్పములవలె, పురుగులవలేయున్నవి. వీటిగురించి బైబిల్ లో, కీటకము నిన్ను కప్పునని, యెషయ 14:11 వ్రాయబడియున్నది. అక్కడ అన్ని విధములైన అసహ్యకరమైన జీవులు అన్ని చోట్ల ఉండి, అవి గొలుసు మాదిరిగా గోడకు అతుక్కుని ఉంటాయి. "ఇవన్నీ ఎందుకిలా గోడకు అతుక్కుని ఉన్నాయి?" అని నాకు ఆశ్చర్యముపేసినది. నాకు అర్ధముకలేదు కానీ, దీని గురించి లేఖనము యూద 1:6 లో ఇలా చెప్తుంది -"మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాసస్థలమును విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పువరకు కటికచీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రము చేసెను".

అందుకేనేమో, నేను చూచితిని, నాకు తెలియదు కానీ అది అలా నాకు కనిపించినది. అక్కడ అన్నీ కూడా ఒకే ఆశతో నన్ను ద్వేషించినవి! నాకు అర్ధముకానివాటిలో అది ఇంకొకటి. అవి అన్నీ కూడా దేవుని సృష్టి కాదు.

కానీ మనుష్యజాతి మీద వాటిక ద్వేషమున్నది. కాబట్టి అవి అలా గోడకు అతుక్కొనియుండుట నాకు సంతోషకరము.

నేను ఆ మంటలనుండి, గొట్టమువంటి మార్గము నుండి బయటకు రావడానికి మొదలుపెడితిని. వెంటనే అక్కడ చీకటిమయము అయినది, అయినప్పటికీ నేను ఆ దెయ్యములను గోడలకు అతుక్కునియుండుట చూసాను. వాటికి చాలా శక్తియున్నది. వాటిని చూసి "ఎవరు వీటితో పోరాడగలరు? ఎవ్వరూ కూడా వీటితో పోరాడలేరు." అని అనుకొంటిని. కానీ ఆ భయము అన్నిటికంటే మించినది. నేను ఆ భయముముందు అస్సలు నిలబడలేకయుంటిని.

(ఆశ అనేది లేదు)

నరకములో హీనమైనది ఏంటి అంటే , అన్నిటికంటే, ఆ శోధనలకంటే హీనమయినది ఏమిటి అని నాకు అర్థమైనది ఏమిటి అంటే, మొట్టమొదట, భూమి మీద జీవనం కొనసాగుతుంది, అక్కడ, భూమి మీద  ఉన్న చాలా మంది జనములకు ఇక్కడ, క్రింద ఒక లోకము ఉన్నది అని కూడా తెలియనే లేదు. వారికి, ఇక్కడ ఒక నిజమైన లోకముయున్నదనీ, కొన్నివేలకోట్ల మంది ఇక్కడ శోధన అనుభవిస్తున్నరనీ, ఒకే ఒక్క అవకాశం కోసం బయటకి రావడానికి బ్రతిమిలాడుకొంటున్నారనీ చాలా మందికి తెలియనే లేదు. అక్కడివారికి బయటకు వెళ్ళడానికి ఒక్క అవకాశము కూడా లేక, వారు భూమి మీద ఉన్నప్పుడు యేసుని ఒక్కసారి కూడా అంగీకరించనందుకు, మొత్తుకుంటూ, ఎల్లప్పటికీ అక్కడ ఉండిపోయారు.

నరకములో హీనమైనది ఏంటి అంటే, అక్కడనుండి ఎప్పటికీ కూడా బయటకి రాలేకపోవడం, రావడానికి కొంచెము ఆశకూడా లేకపోవడం. కాని నాకు అర్థమయింది. నాకు నిత్యత్వము అర్థమయింది. మనకు ఇక్కడ భూమి మీద అస్సలు అర్థం కాదు. కాని అక్కడ నాకు చాలా బాగా బోధపడినది. నేను ఎరిగియుంటిని. నాకు కొంచెము కూడా బయటకి రావడానికి ఆశ అనేని లేక, నేను అక్కడే ఉండేవాడినేమో. నాకు నా భార్య గుర్తుకువచ్చినది. అక్కడ ఉంటే నేను ఎప్పటికీ కూడా నా భార్యని చేరుకోలేను!. నేను ఆమెతో ఎప్పుడూ చెప్పేవాడిని, నేను నీకు ఎటువంటి కారణంచేతనైనా, భూకంపము వల్ల కానీ, ఏ విధమైన భయంకరమైన దానివల్ల కానీ నీకు దూరమయితే, "నేను ఖచితముగా నిన్ను వెతికి పట్టుకుని, నిన్ను చేరుతాను" అని. కానీ ఇక్కడ ఆమెను ఎప్పటికి చేరుకోలేను. ఆమెను ఎప్పటికీ కూడా చూడలేనేమో. నేను ఎక్కడ ఉన్నానో కూడా ఆమెకు బహుశా తెలియకపోవచ్చు, మరల నేను ఆమెతో ఇంకా ఎప్పటికీ మాట్లాడలేకపోవచ్చు. ఆ ఆలోచన నన్ను బాగా కలవరపెట్టినది. నరకములో ఉండుట వలన, నేను ఆమెను ఎప్పటికీ కలవలేకపోవడం,చూడలేకపోవడం, మాట్లాడలేకపోవడం, నేను ఎక్కడ ఉన్నానో ఆమెకు

తెలియపరచకపోవడం, మరియు అక్కడ నుండి అస్సలు బయటకి రాలేనని ఆశకూడా లేకపోవడం! అర్థంచేసుకోండి, మీరు అక్కడనుండి అస్సలు బయటకి రాలేరు, ఎప్పటికి కూడా!. భూమి మీద చూడండి, ఎప్పుడూ ఆశ ఉంటంది. ఆఖరికి, బయటకి తెలియకుండా, బందీలుగా హింసింపబడుచున్న వారికి కూడా బయటకి వెళ్ళడానికి లేక చివరకు చనిపోయి ఐనా అక్కడనుండి బయటపడాలనే ఆశ ఉంటుంది.

కానీ మనకు ఎప్పుడూ కూడా ఆశలేని సందర్భము లేదు. యెషయా 38:18 లో ఈ విధముగా చెప్పబడినది-

"పాతాళమున నీకు స్తుతి కలుగదు మృతి నీకు కృతజ్ఞతా స్తుతి చెల్లింపదు సమాధిలోనికి దిగువారు నీ సత్యమును ఆశ్రయించరు ".

ఆశ ఉండదు, యేసుక్రీస్తుయే సత్యము, ఆయనే నిత్యము.

(యేసుక్రీస్తు ప్రత్యక్షమగుట)

అప్పటికి నేను ఆ గొట్టము వంటి మార్గములో పైకి వెళ్తుండగా, నేను చాలా భయపడుతూ, కొంచెమైనా ఆశలేక, ఆ దెయ్యములకు భయపడుతుండగా, ఒక్కసారిగా, నాకు ఏసుక్రీస్తు కనిపించారు! "దేవునికి స్తోత్రం!" యేసు కనిపించారు! ఆ చోటు ఒక్క సారిగా వెలుగుతో నిండిపొయినది. నేను కేవలము తనయొక్క రూపము, మనిషి లాంటి రూపు మాత్రమే చూడగలిగాను. తన ముఖము ఎంతో కాంతివంతముగా ఉండుట వలన నేను ఆ ముఖమును చూడలేకపోయాను. నేను కేవలము ఆ కాంతిని, రూపమును చూసి, మోకరిస్తూ కుప్పకూలాను. తనను స్తుతించడము తప్ప ఏమీ చెయ్యలేకపోయాను. అది ఎంతో గొప్పగా ఉన్నది. ఒక్క క్షణం క్రితం నేను తప్పిపోయి బయటకు రాలేను అన్నట్లు ఉన్నాను, కానీ ఒక్కసారిగా నేను ఆ చోటు నుండి బయటపడ్డాను, ఎందుకంటే నాకు అప్పటికి దేవుడు తెలుసు కాబట్టి. అక్కడ ఉన్న వాళ్ళు బయటకు రాలేరు కానీ నేను ఎందుకు రాగలిగాను అంటే నేను యేసుని ఎరిగియున్నాను కనుక. నాకు తెలుసు మరియు నాకు అర్ధమయింది ఏమిటంటే, ఒక్క యేసు వలన తప్ప ఎవ్వరు కూడా అక్కడనుండి బయటకి రాలేరు అని. అయన ఒక్కరే మనలను ఆ చోటికి వెళ్ళకుండా కాపాడగాలిగేవాడు.

ప్రకటన గ్రంధము 1:16 లో చెప్తుంది - యోహాను, స్వర్గమునకు వెళ్ళినప్పుడు, ఏసుక్రీస్తు ని చూసి, అతని ముఖము నుండి వచ్చే వెలుగు, సూర్యుని నుండి వెలువడే వెలుగువలె ఉన్నది అని చెప్పాడు. మరియు తను, యేసుని చూసినపుడు, ఒక చచ్చిన వాని వాలే తన పాదాల చెంత పడెను అని చెప్పాడు. నేను కూడా

అదేవిధముగా చేసితిని. నాకు తనని అడగడానికి వెయ్యి ప్రశ్నలు ఉండి ఉంటాయి అని ఇప్పుడు మీరు అనుకోవచ్చు. కానీ, మీరు తనని చూసినప్పుడు, మీరు కేవలము దేవుని స్తుతించడము, తను మిమ్మల్ని రక్షించినందుకు కృతజ్ఞతలు చెప్పడము తప్ప ఏమీ చెయ్యలేరు.

నేను కాస్త నెమ్మదించి, ఆలోచించడం మొదలుపెడుతూ, దేవునికి ఈ విధముగా చెప్దాము అని అనుకొనేలోపు, నాకు తెలిసి, దేవుని నేను నోరుతెరిచి గట్టిగ అడగను కూడా లేదు, ఇలా అనుకున్నాను.. అయన నాకు సమాధానమిచ్చారు. నేను అడిగాను- "దేవా, ఎందుకు నన్ను ఈ చోటికి పంపావు? ఎందుకు నన్ను ఇక్కడికి పంపావు?" అయన చెప్పాడు -" ఎందుకంటే ప్రజలు ఈ చోటు ఉన్నది అని నమ్మరు." అని చెప్పారు- "కొంతమంది నా బిడ్డలే ఇంకా ఈ చోటు నిజముగా ఉన్నది అని నమ్మరు". నేను ఆ మాటలు విని ఆశ్చర్యపోయాను. ప్రతి ఒక్క క్రైస్తవుడు ఈ చోటు ఉన్నది అని నమ్మితీరాలి అని అనుకొన్నాను. కానీ అందరు ఇలాంటి మండే నరకము ఉన్నదని నమ్మకపోవచ్చు. నేను దేవుని అడిగాను- "ఎందుకు నన్ను ఎంచుకున్నావు?" అని. కానీ ఆ ప్రశ్నకు మాత్రము సమాధానము ఇవ్వలేదు.

అక్కడికి వెళ్ళడానికి నన్ను ఎందుకు ఎంచుకున్నారో నాకు కొంచెం కూడా బోధపడలేదు. అక్కడికి వెళ్ళమంటే మాత్రం, నేను ఆఖరివాడనైయుంటాను. నేను నా భార్య దెయ్యముల చిత్రము చూడడానికి అసహ్యించుకుంటాము. ఎటువంటి చెడు ఆయినకు మాకు ఇష్టము ఉండదు. నేను వేసవిని కూడా ఇష్టపడను, నాకు తక్కువ వేడి మాత్రమే నచ్చుతుంది. అక్కడ అంతా రోతగా ఉంది . ఏది కూడా సరైన పద్ధతిలో ఉండదు. కానీ అక్కడ అంతా కూడా గజిబిజిగా, చిందరవందరగా, చాలా అసహ్య మైనదిగా ఉన్నది. నేను ఎప్పుడూ కూడా ఏదైనా క్రమపద్దలో ఉండేదానిని, అద్భుతముగా ఉండేదానిని ఇష్టపడతాను. ఆయన నా ప్రశ్నకు సమాధానము చెప్పలేదు కానీ , ఆయన ఇలా చెప్పారు -"వెళ్లి అందరికీ చెప్పు, నేను ఈ చోటును అసహ్యించుకుంటాను అని, నేను సృష్టించిన ఏ ఒక్క సృష్టి కూడా ఇక్కడికి వెళ్ళడం నాకు ఇష్టము లేదు, ఏ ఒక్కరు కూడా! నేను ఎప్పుడూ కూడా మనిషి కోసం దీనిని చెయ్యలేదు. ఈ చోటు దెయ్యములకు, వాటి దూతల కొరకు చేశాను. నువ్వు వెళ్లి ప్రజలకు చెప్పాలి! నేను నీకు నోరు ఇచ్చాను, నువ్వు వెళ్లి చెప్పు!"

నాలో నేను అనుకున్నాను, దేవా! వాళ్ళు నన్ను నమ్మరు! వారు నన్ను ఒక వేర్రివాడను, లేక ఒక పిచ్చి కల కన్నాను అని అనుకుంటారు. అంటే, నీకు అనిపించలేదా! అని అనుకుంటుంటే, దేవుడు నాకు సమాధానమిస్తూ ఇలా అన్నాడు-" వారికి అర్ధమయేలా చెప్పుట నీ పని కాదు! అది పరిశుద్ధాత్మ యొక్క పని. నువ్వు కేవలము వెళ్లి చెప్పు!" అప్పుడు నేను లోపల " అవును ప్రభువా!" అని అనుకున్నాను. నువ్వు మనిషి ఏమనుకుంటాడో అని అనుకోకూడదు. నువ్వు కేవలము వెళ్లి చెప్పాలి. అంతే. మిగిలినది దేవుని

కార్యము. ఆమెన్? అప్పుడు నేను అన్నాను -"దేవా! ఎందుకు నన్ను వారు అంతలా అసహ్యించుకున్నారు?" ఎందుకు ఈ జీవులు నన్ను అసహ్యించుకున్నారు?" . అప్పుడు ఆయన అన్నారు-"ఎందుకంటే నువ్వు నా రూపములో సృష్టింపబడ్డావు. వాటికి నేనంటే అసహ్యము". మీకు తెలుసా, దెయ్యము, దేవునికి వ్యతిరేకముగా ఏది కూడా చెయ్యలేదు. దేవుని గాయపరచలేదు కానీ, దేవుని సృష్టిని మాత్రం ఎంతైనా గాయపరచగాలవు. అందుకని దెయ్యము, మనుష్యజాతిని అసహ్యించుకుంటుంది. వారిని ఓడించి, నరకమునకు తీసుకువెళ్తుంది. మరియు, దేవుని సృష్టిని బాధపెట్టడానికి మానవుని మీదకు అనేక రోగములను తెస్తుంది.

(దేవుని శాంతము)

అప్పుడు దేవుడు తన ఆలోచనలతో నన్ను నింపాడు. తన హృదయములో ఒక విషయును ముట్టడానికి నాకు అవకాశమును ఇచ్చారు. ఆయన ఎంతగానో మానవజాతిని ప్రేమిస్తారు. నమ్మసఖ్యము కానిది. నేను ఆ ప్రేమను తాళలేను. తట్టుకోలేనంత ప్రేమ. మనుష్యునిపైన ఆయనకు ఉన్న ప్రేమ, ఈ శరీరం తట్టుకోలేదు. మీకు తెలుసా మనము మన భార్య బిడ్డలను ఎంతగా ప్రేమిస్తామో? ఎఫెసీయులు 3:19 లో దీని గురించి చెప్పినట్లు - "అది దేవునికి మనమీద ఉన్న ప్రేమతో ఎంతమాత్రము మనం పోల్చలేము. అయన ప్రేమ, మనము ప్రేమించాగాలిగిన ప్రేమకంటే, హద్దులులేని గొప్ప ప్రేమ. జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను" ఆ జ్ఞానము ఎంత వేగముగా వెళ్తుంది అంటే, మీరు దానిని గ్రహింపలేరు. ఆయన మానవజాతిని ఎంతలా ప్రేమిస్తాదని నేను నమ్మలేకపోయాను అంటే, ఏ ఒక్కర్ను నరకమునకు వెళ్ళకుండా ఉండడానికి, తను చనిపోవడానికి వెనుకాడరు. మరియు, తన సృష్టిలో ఏ ఒక్కరైనా అక్కడకి వెళ్ళడం, ఆయనను చాలా బాధిస్తుంది. అది ఆయనను చాలా గాయపరుస్తుంది. మనలో ఏ ఒక్కరైనా అక్కడకు వెళితే అయన ఏడుస్తారు. అది చూసి నాకు ఎంతో బాధవేసినది.

అయన హృదయము నాకు బాగా అర్థమయింది. అయన తన హృదయమును ముట్టుటకు నాకు అవకాశము ఇచ్చారు. మానవజాతిలో ఏఒక్కరు అయిన అక్కడికి వెళ్ళడం ఆయనను బాధిస్తుంది. మరియు నాకు అనిపించింది -"నేను బయటకి వెళ్లి నా చివరి శ్వాస వరకు యేసు ప్రేమ, ఆయన మంచితనము గూర్చి సాక్ష్యము ఇవ్వాలి " అని అనిపించినది. అంటే, మనకు శుభవర్తమానము ఉన్నది. అది శుభవార్త. మరియు శుభవార్త గురించి ప్రపంచానికి తెలియదు. వారికి దీని గురించి చెప్పాలి! మీకు తెలుసా, మనము ఈ జ్ఞానమును పంచాలి. జనములకు, దీని గురించి జ్ఞానము కొంచెము కూడా లేదు. దేవుడు, ఆయన మంచితనము గూర్చి అందరికి తెలియపరచాలి అని కోరుకునుచున్నారు. ఏ ఒక్కరు కూడా నరకమునకు వెళ్ళకూడదు అని కోరుకుంటున్నారు.

ఆయన ఇంకా ఏమి చెప్పారంటే- "వారికి చెప్పు, నేను చాలా త్వరగా వస్తున్నాను" అని. ఆయన మరల చెప్పారు- " చెప్పు వారికి, నేను చాలా చాలా త్వరగా వస్తున్నాను" అని. ఇప్పుడు నేను అనుకుంటున్నాను, నేను ఆయనను ఎందుకు ఇలా అడగలేదా అని-" అంటే దాని అర్థమెన్తి దేవా? " త్వరగా " అంటే నీకు, ఎంత త్వరగా? " అని. ఈ విధముగా మనము ఆలోచిస్తాము. కానీ నేను ఈ సంగతిని దేవుని అడగలేదు. ఇవన్నిటినీ మీరు అప్పుడు అడగాలి అని అనుకోరు. మీకు కేవలము దేవుని స్తుతించాలి అని మాత్రమే అనిపిస్తుంది. దేవుడు మీ ప్రక్కన ఉన్నప్పుడు మీలోనికి వచ్చే శాంతి వివరింపలేనిది. నేను ఎన్నో పరిశుద్ధాత్మ అభిషేకముల కూడికలకు వెళ్ళాను కానీ, దేవుని ప్రేమ, ప్రశాంతత, ఆయన ప్రక్కన ఉన్నప్పుడు ఉండే ప్రశాంతతకు పోలికలేదు.

అప్పుడు నేను పైకి చూచి, గోడల మీద ఉన్న క్రూరమయిన ఈ దెయ్యములను చూచితిని. అవి నాకు గోడమీద చీమల వాలే కనిపించినవి! కేవలము ఒక చీమలవలె కనిపించినవి! అవి అప్పటికి పెద్దవిగానే ఉన్నవి కానీ, దేవుని శక్తి చేత, మీ ప్రక్కన ఆయన ఉండుట చేత, ఆయన అద్భుత శక్తి చేత అవి కేవలము చీమలవలె కనిపించినవి!. నేను వాటి నుండి రాలేకపోయాను. నేను అనుకున్నాను-"దేవా! అవి కేవలము చీమలు మాత్రమే!". అప్పుడు ఆయన నాతో-"నువ్వు కేవలము నా నామమున వాటిని బంధించి, తరిమికొట్టాలి" అని అన్నారు. నాకు అనిపించినది- "ఓయీ, ఇదే శక్తి, సంఘమునకు ఇవ్వబడినది" అని. ఇవి చాలా క్రూరమైనవిగా ఉన్నవి, యేసు లేకుండా మనము, ఆ దెయ్యములతో పోరాడలేము. అవి ఎంతో క్రూరమయినవి. కానీ యేసుతో, అవి ఎంతమాత్రము కూడా సరిపోవు. అప్పటికప్పుడు నాలో చాలా ధైర్యం వచ్చింది. ఆ జీవులని చూసి నాకు -" ఓయీ జంతువుల్లారా, మీరా నన్ను శోధించినది? నన్ను ముక్కలుగా చీల్చివేయ్యాలనుకున్నది? రండి! ఇప్పుడు రండి నా మీదకు!" అని అనాలనిపించినది. నాకు ఉన్న ఆ కొంచెము మాంసముతో లేచానేమో, ఎలా అంటే " దేవా! రమ్మను వాటిని నాముందుకు!" అన్నట్లు.

(నరకమును విడుచుట)

అక్కడనుండి రాగా, వెంటనే భూమి మీదకు వచ్చేసాను. మేము పైకి వెళ్ళాము ఎందుకంటే, అప్పటిదాకా, ఆ గొట్టము వంటి గుహలోనే ఉంటిమి. త్వరితముగా నేను అక్కడ దాన్ని ఏమీ కూడా చూడలేకపోయాను. అది ఒక సుడిగుండము వాలే ఉన్నది. పెద్ద సుడి గుండము వాలే. మేము పైకి వెళ్తూ ఉన్నాము. పైకి వెళ్ళడానికి ఇంకా పైపైకి వెళ్ళాము. మేము దాని పైకి వెళ్ళాక భూమి యొక్క పైతట్టు చూచితిని, అది, అంతా ఎత్తులో ఉన్నది. భూమి యొక్క వక్రము అలా ఉన్నది. తిరిగి భూమిని చూచుట నాకు చాలా ఆనందము వేసినది! దేవుడు నేను తిరిగి భూమిని చూడడానికి నాకు అవకాశము ఇచ్చారు! ఆయన ఆ గుహని ఎలా అంటే అలా

ఉండడానికి వదిలేయగలరు.  నేను చిన్నప్పటి నుండి, భూమి ఆకాశము నుండి చూస్తే ఎలా ఉంటుందో చూడాలని నా మనసులో ఉన్నదని ఆయనకు తెలుసు. బహుశా నేను చిన్నతనం నుండి స్టార్ ట్రెక్ చూసి నాకు ఆ కోరిక కలిగి ఉంటుంది. మీకు తెలుసా? ఆకాశము నుండి భూమిని చూస్తే , అది ఎటువంటి సాయం లేకుడా ప్రేలాడుతూ ఎంతో అందంగా ఉంటుంది అనుకున్నాను. బైబిల్ లో చెప్పినట్లు. యోబు 26:7 చెప్తుంది- "శూన్యమండలముపైని ఉత్తరదిక్కుననున్న ఆకాశవిశాలమును ఆయన పరచెనుశూన్యముపైని భూమిని ప్రేలాడచేసెను".

మీరు దీనిని చూసారంటే, "ఏది అసలు దీనిని ఇలా పైకి  పట్టుకుంటుంది? ఇది ఇంత సరిగ్గా ఎలా తిరగగాలుగుతుంది?" అని మీరు అనుకుంటారు. కేవలము దేవుని స్వధీనములో ఉన్నది కనుకు ఈ భూమి ఇలా తిరుగుతుంది. దేవిని శక్తి ఏదైతే నాలో ప్రవహించిందో, తనకున్న శక్తి, అద్భుతమైనది. ఆయనకు ఎంతో శక్తి ఉంది. ప్రతి చిన్న ఒక్కటి కూడా అయన ఆధీనములో ఉన్నది. ఆయనకు తెలియకుండా మీ తలపై నుండి ఒక్క చిన్న వెంట్రుక కూడా క్రింద పడదు. ఆయనకు తెలియకుండా ఒక్క పక్షి కూడా నేలరాలదు. ఈ ఆలొచనలన్నీ కూడా నాలో ప్రవహిస్తున్నాయి.దేవునికి చాలా శాక్తి ఉన్నది. ఆ శక్తి లో నేను పూర్తిగా మునిగిపోయాను. యెషయా 40:22 లోని ఒక లేఖనము , దేవుడు, భూమి ఒక్క మధ్యలో కూర్చుని ఉన్నాడు అని చెప్తుంది. కనుక, ఇప్పుడు నేను ఆ  భూమి మధ్యలో ఉనన్ను. నాకు ఇంకో ఆలోచన ఏమని వచ్చింది అంటే -"దేవా! క్రిస్టఫర్ కోలంబస్ కంటే ముందే, ఈ భూమి గుండ్రముగా ఉంటుంది అని, ఈ లేఖనము చూసి తెలుసుకోవచ్చు కదా?".  ప్రజలు ఇంతకు మునుపు, భూమి చదరముగా ఉండేది అని  అనుకున్నారని మీకు తెలుసా?.

ఏదైనా కానివ్వండి, మేము క్రిందికి వస్తున్నప్పుడు, వేడిగా ఉన్న కేడెములలో నుండి రావలసి ఉంది.  భూమి కి ఉన్న వేడి కేడెములలో నుండి మేము వెళ్తున్నామని నాకు అర్థమయింది. నాకు ఆ విషయము తెలిసింది. నేను దేవునితో ఉన్నప్పటికీ, ఆయనను ప్రక్కనే ఉంచుకొని కూడా నాకు ఒక పిచ్చి ఆలోచన - "ఈ వేడి డాల్లలోకుండా మేము ఎలా వెళ్ళగలము?" అని అనిపించింది. మీకు తెలుసా, గాల్లో ఎగిరినప్పుడు ఏవిధంగా అయితే ఒక నిర్దిష్ట మైన కోణాన్ని తీసుకుని వెళ్తారో?. ఆ కోణంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అలా వెళ్ళాము.దీనిలో ఎటువంటి ఆశ్చర్యము లేదు!. దేవుడు తన కళ్ళు త్రిప్పుకొని, " నేను చూస్కుంటాను" అని అనుకుని ఉంటాడు నా పిచ్చి ఆలోచన చూసి. కీర్తనల గ్రంధము 47:9 చెప్తుంది -" భూనివాసులు ధరించుకొను కేడెములు దేవునివి ఆయన మహోన్నతుడాయెను".

ఆయనకు ప్రతి చిన్నది కూడా ఆయన ఆధీనములో ఉన్నది. ఆయన నన్ను వదిలి వెళ్ళటము నాకు ఎంత మాత్రము ఇష్టము లేదు. నాకు ఆయన సన్నిధిలోనే ఉండాలని ఉంది. మేము కాలిఫోర్నియా కి వేగిరముగా వస్తున్నాము. చాలా అంటే చాలా వేగంగా వచ్చి మా ఇంటి పైకి వ చ్చేసాము. నేను అక్కడ నిలబడి మా ఇంటి కప్పులోకుండా మా ఇంటిని చూడగలిగాను. మరియు నేను మా ఇంటి నేల మీద పడి ఉండుట చూసాను. నేను ఒక్కసారే ఖంగుతిన్నాను. అక్కడ నా దేహము పడి ఉండుట చూసి ,"అది నేను కాదు, నేను ఇక్కడ ఉన్నాను, ఇది నేను!" అని అనుకున్నాను. మీకు తెలుసా, మీరు మిమ్మల్ని, ఇద్దరుగా ఎప్పుడూ చూసుకుని ఉండరు. ఇక్కడ, నేను నేలపైన నేను పడి ఉండటం చూసి- "అది నిజముగా నేను కాదు" అని అనుకున్నాను. మరి పౌలు ఒక లేఖనములో, 2 కొరింథీయులు 5:1 లో మన గుడారమైన ఈ నివాసము అని ఉన్నది. అది నాకు చాలా బలంగా తాకినది. నేను " అది కేవలము గుడారము గురించి చెప్తున్నాడు" అని అనుకున్నాను. " అది కేవలము నిత్యము కానిది, కొంతకాలము వరకే, కానీ ఇది నిజమైన నేను." అని అనుకున్నాను. నాకు మరొకటి బలముగా తగిలినది ఏమిటంటే, మనకు ఏ జీవితమునకై చింతిస్తూ ఉంటామో, అది యాకోబు 14:4 లో చెప్పినట్లు, జీవితము కేవలము ఆవిరి వంటిది, జీవితము చాలా చిన్నది. నీవు 100 సంవత్సరములు జీవిస్తే, అది కేవలము వ్యర్థమే! అది ఆవిరైపోతుంది. " మనము దేవుని కొరకు జీవించాలి" అని నాకు అనిపించింది.మనమిక్కడ ఏమి చేస్తామో, అది నిత్యత్వములో లెక్కించబడుతుంది. మనము సాక్ష్యము ఇవ్వాలి. మనమెక్కడ ఉన్నామో, అక్కడనుండి లేచి, జరుగుతున్న నష్టాన్ని పూడ్చాలి. మన చుట్టూ అల్లుకున్న చిన్న చిన్న విషయాలకు మనము చింతించడం మానెయ్యాలి. మనము ఉన్న చోటు నుండి లేచి వెళ్లి శుభవర్తమానము చెప్పాలి, పంచాలి. ఎందుకంటే ఇది చాలా అవసరమైనది, వేగవంతముగా చెయ్యవలసినది.

కానీ నేను అక్కడ నా దేహము పడి ఉండుట చూసి, కారులో నుండి బయటకు వచ్చి మరల దానిలోనికి తొంగి చూస్తున్నట్లు అనిపించినది. అది నువ్వు కాదు. అది నీ కారు. అది కేవలము అన్ని చోట్లకు తిరుగుతుంది. అది నాకు అలానే కనిపించింది. అది నన్ను ప్రపంచములోని అన్ని చోట్లకు తీసుకువెళ్తుంది కానీ, నిజమైన నేను మాత్రము ఇదే. మరియు,"దేవా! వెళ్ళకు! వెళ్ళకు!" ని అనుకున్నాను. ఇంకొంచెం సేపు నీతో ఉండాలని ఉంది అని అనుకున్నాను. కానీ ఆయన వెళ్ళిపోయారు. నేను మరలా నా దేహమునకు వచ్చేసాను. ఏదో నన్ను లగినట్లు అనిపించింది. ఎలా అంటే, నా ముక్కులోనికో, నోటిలోనికో ఒక్కసారి వెళ్ళినట్లు అనిపించినది.

ఎప్పుడైతే ఆయన నన్ను వదిలి వెళ్ళారో, అప్పుడు నా మెదడులోకి, భయము, శోధన మరియు అక్కడ జరిగిన హింస గుర్తుకు వచ్చినవి!. ఎందుకంటే బైబిల్ లో 1 యోహాను 4:18 లో ఈ విధముగా వ్రాయబడి ఉంటుంది-" పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును''. నేను అప్పటివరకు సంపూర్ణమయ్న ప్రేమ ప్రక్కన ఉన్నాను. ఆయన నన్ను ఎప్పుడైతే వదిలి వెళ్ళారో, అప్పుడు నా మెదడులోకి భయము, నరకమును గూర్చి

శోధనలు గుర్తుకువచ్చినవి. నేను దానిని తట్టుకోలేకపోతున్నాను!. నేను వాటిని తట్టుకోలేకపోతున్నాను! గట్టిగా అరుస్తున్నాను.నేను ఎంతో వేదనతో ఉన్నాను. నేను దానితో ఉండలేకపోతున్నాను. ఈ శరీరము అటువంటి భయమును తట్టుకోలేదని నాకు తెలుసు. అటువంటి వత్తిడిని ఈ దేహము ఏమాత్రము తట్టుకోలేదు. మీ దేహమునకు ఎంతమాత్రము శక్తి లేదు. అందుకే నేను "దీనిని నా మెదడులోనుండి తీసివెయ్యమని" ప్రార్థించమన్నాను, ఆలాగున ప్రార్థించగలిగాను.

సాధారణముగా అయతే, మీరు ఆ వత్తిడిని మీ నుండి తీసివెయ్యడానికి ఎవరో ఒకరు వద్దకు వెళ్లి ఆ భయము నుండి బయటపడడానికి చికిత్స చేయించుకోవల్సివస్తుంది. కానీ దేవుడు వెంటనే నన్ను ఆ వత్తిడిని నుండి బయటపడవేసినాడు. ఆయన కేవలము ఆ జ్ఞాపకాలను నాలో ఉంచి, ఆ వత్తిడిని, భయమును నా నుండి తీసివేసినారు. అది చాలా గొప్ప విషయము!

ఏదిఏమైనా, ఈ విషయం జరిగిన తరువాత ఎన్నో జరిగినవి. వాటన్నిటిని గూర్చి, దేవుడు నాకు ఏమి జరుగుతుందో చెప్పాడో, మాట్లాడుకోవడానికి మనకు సమయం ఉంటుంది అని అనుకుంటున్నాను.

ఇంకా ఇక్కడ దేవుని ఎరుగక ఉంటే, మిమ్మల్ని మీరు ఒక ప్రశ్న అడగాల్సిందే. " నేను వీరు చెప్పే విషయాలన్నిటినీ నమ్మాలా?, వీళ్ళు చెప్పేది నిజమా, నన్ను, వీళ్ళందరినీ నమ్మాలా?" అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా నరకము గురించి దేవుని వాక్యము ఏమి చెప్తుంది. మీరు మళ్లీ అవకాశమును తీసుకుని " లేదు, నేను నమ్మను! ఇది నిజమని నేను నమ్మను!" అని చెప్పదలుచుకున్నారా?. అయతే మీరు దేవుని వాక్యమంతటిని విసిరేసి, మేము చెప్పేది అంతా కూడా వినకుండా తీసిపారెయ్యాలి. మీ యొక్క పూర్తి నిత్యత్వములో ఈ అవకాశము తీస్కోదలచుకున్నారా? అది నాకు మాత్రం చాలా వెర్రితనముగా అనిపిస్తుంది. మిమ్మల్ని దెయ్యము ఓడించేలా చేస్కోవద్దు. అక్కడ, చివరన ఉన్న ఆ పెద్ద జీవి మిమ్మల్ని చూసి నవ్వుతున్నది.(చిత్రం లో చూపింపబడినది). మీరు నరకమునకు వెళ్తే అది ఆ విధముగా నవ్వుతుంది. అది అప్పుడు నవ్వుతుంది, ఎందుకంటే, నీకు దేవుని స్వీకరించే అవకాశము ఇవ్వబడినా కూడా నువ్వు దాన్ని వదులుకున్నందుకు. కానీ మీరు అక్కడ ఒక్కసారి ఉంటే, వెనుతిరిగి చూడరు. ఖచ్చితముగా వెనుతిరగాలేరు. అక్కడ మీరు మిమ్మల్ని ఎప్పటికి కుడా కోల్పోయినట్లే.

నీకు నువ్వు చెప్పుకోవచ్చు-"నేను మంచివాడిని, చాలా మంచివాడిని, నేను ఆ చోటికి వెళ్ళాను". మీరు బహుశా, చాలా మంది కంటే మంచివారు అవొచ్చు. కానీ మిమ్మల్ని మీరు ఆ విధంగా పోల్చుకోకూడదు. మనం దేవుని ప్రమాణాలతో పోల్చుకోవాలి. ఆయన ప్రమాణాలు మన ప్రమాణాలకంటే ఎంతో ఉన్నతమయినవి. దేవుని వాక్యము, నువ్వు ఒక్కసారి అబద్ధము చెప్పినా, నీ జీవితములో కేవలము ఒక్కసారి అబద్ధము నిన్ను

జీవితాంతము అబద్ధములాడువానిగా చూస్తుంది. నీ జీవితములో ఏ ఒక్కసారైనా దొంగిలిస్తే, కాగితపు క్లిప్ అయినా, నీ యజమానుని కొద్ది నిమిషములైనా, ఏదయినా, ఒకేఒక్కసారి చేసినా ,అది నిన్ను ఎప్పటికీ దొంగగా  చేస్తుంది. ఏ కారణము లేకుండా మీరు కోపగించుకున్నా, మీకు వ్యతిరేకముగా ఎవరైనా ఏమైనా చేస్తే వారిని క్షమించకపోయినా, పర స్త్రీ ని మోహించినా, ఇప్పుడు చెప్పిన అన్నిటిలో, మీరు ఒక్కసారి చేసినా కూడా అవి మిమ్మల్ని పాపులుగా చేస్తుంది, మిమ్మల్ని పరలోకమునకు పంపదు. మీరు సరిగా చూస్తే వీటన్నిటిలో మనము సరిగా లేము, మనంతట మనము ఇవన్నీ చేసి అక్కడకు వెళ్ళలేము. తీతుకు 5:3 లో -" మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరముచొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను''.

ఆమెన్. కాబట్టి అది పూర్తిగా నీవు ఎవరితో పోల్చుకుంటావనే దానిమీద ఆధారపడియుంటుంది. ఎలా అంటే, కొండమీద ఒక గొర్రెల మందను చూచెను, ఆ కొండమీద ఆ గొర్రెలు, తెల్లగా, అందంగా ఉండుట చూచిన స్త్రీ, ఆమె ఆ మందను చూచి - " ఆ గొర్రెల మంద వైపు చూడు. అవి ఎంత తెల్లగా, అందంగా ఉన్నవో" అని అన్నది. కానీ ఆమె పడుకోవడానికి వెళ్ళినప్పుడు, ఒక్క రాత్రిలో  మంచుపడింది. ఆమె ఆ రాత్రి గడిచాక, తెల్లవారినంక లేచి చూసేసరికి, అవి ఆ మంచు వలన, వాటికి కాంతి తగ్గిపోయి, నెరసిన రంగుతో, మునుపు ఉన్న మంచువంటి తెలుపు పోయినది.కాబట్టి మనము దేవునితో పోల్చుకోవలసిన అవసరమున్నది. ఆయన ప్రమాణములు మనకంటే ఎంతో గొప్పవిగా ఉన్నవి. కనుక మనకు రక్షకుడు కావాలి. మనంతట మనము అక్కడికి వెళ్ళలేము. దేవుడు ఆ బహుమానమును మనకు ఉచితముగా ఇస్తున్నాడు. ఆయన యోహాను సువార్త 14:6 లో ఇలా చెప్తున్నారు-" యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు''. మనలను ఈ చోటు నుండి బయటకు రావాలంటే ఆయన ఒక్కరే మార్గము.

కనుక దేవుని ఎరుగని వాళ్ళు ఇక్కడ ఎవరైనా ఉంటే, నిజముగా ఎవరైన దేవుని ఎరుగక, ఆయనను మీ జీవితములోనికి రక్షకునిగా రమ్మని అడగక ఇప్పటివరకు ఉన్నవాళ్లు ఉంటే, అలా నోరు తెరిచి యేసును మీ జీవితములోనికి రమ్మని అడిగే సందర్భమునకు రాకపోతే? ఎవరైనా ఉంటే, ఇప్పుడే లేచి నిల్చుంటారా? ఇక్కడ ఉన్నవారిలో ఎవరినా యేసు కోసం నిల్చుంటారా? ఆ దెయ్యమును, ఆ వింత జీవిని, మిమ్ముని చూసి నవ్వనివ్వకండి. మీకు అవకాసము ఉన్నప్పుడు లేచి నిల్చోండి. ఎందుకంటే, మీకు ఎంత సమయము ఉన్నదో మనకు. మీరు ఎప్పుడూ చనిపొతారో మీకు తెలీకపోవచ్చు. అలా జరిగితే మీరు నరకములో పడిపోవచ్చు.

నన్ను చెప్పనివ్వండి, అక్కడ కేవలము ఒక వేడి మాత్రమె భరించలేనిది. న్యూయార్క్ టవర్స్ నుండి క్రిందకు దూకిన వాళ్ళను చూసాము. వాళ్ళు చేతులు పట్టుకుని దూకారు. అది ఎంత భయంకరంగా ఉండి ఉంటుంది. మీకు తెలుసా, అంతా పైకి ఎక్కి మీరు ఎప్పుడైన క్రిందికి చూసి, అక్కడ నుండి దూకాలి అనుకుంటే, అది అస్సలు ఆలోచింపసఖ్యముకానిది. కానీ వారు ఆ వేడిని తట్టుకోవాలి. మరియు అది ఒక్క 5 క్షణములు మాత్రమే కావచ్చు, అది వారిని 2000 డిగ్రీల వేడితో వారిని కాల్చి బూడిద చేస్తుంది. భూమి యొక్క మధ్యభాగమున 12000 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది అని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. కాబట్టి మీరు నిత్యత్వం కోసం వాటిని సహించాలి. మీరు ఇంకా దానికుండా వెళ్ళాలి అనుకుంటే, అది ఖచితముగా మూర్ఖత్వమే అవుతుంది. ఇదే సరైన సమయము...

(ప్రకటించువాడు మాటలడుతూ)

బైబిల్ నిజముగా చాలా సరళముగా ఉంటుంది, మనమందరమూ పాపులము, కానీ ఎవరైతే దేవుని అంగీకరిస్తామో, వారు రక్షింపబడతారు. యేసు- మీరు నన్ను బహిరంగముగా, అందరిముందు అంగీకరిస్తే, నేను వారిని అంగీకరిస్తాను అని అంటున్నారు. మీ పేరు పరలోకమందున్న తండ్రికి మరియు పరిశుద్ధ దూతల ఎదుట చెప్పి అంగీకరించండి. మీరు మనుష్యుల ముందు నన్ను తృణీకరిస్తే, నేను మిమ్ములను పరలోకమందున్న నా తండ్రి ఎదుట తృణీకరిస్తాను. నేను మిమ్మల్ని ఒకటి చెయ్యమని కోరుచున్నాను. మీరు ఇప్పటివరకు, మనుష్యులముందు కానీ, బహిరంగముగా కానీ, యేసు క్రీస్తు వారిని నీ రక్షకునిగా అంగీకరించకపోతే, కేవలము నీ సొంత దేవునిగా అంగీకరించియుంటే, పరలోకము నీ నిత్యత్వము గృహము అవునో కాదో నీకు తెలియకపోతే, గుర్తుతెచ్చుకోండి, ఏసుప్రభువు సిలువ మీద దిగంబరులయియుంటిరి, సంతవీధులలో నీకోసం సిలువపైన వ్రేలదతీయబడి ఆయన నీ అవమానమును మోశారు.

మీరు ఈ ప్రార్ధనను, మీ హృదయలోతుల్లో నుండి ప్రార్ధిస్తే, దేవుడు మీ ఆత్మలను రక్షిస్తాడు. మరియు ఆయన మరీ అంత దూరంగా కాకుండా త్వరగానే మీకు ఒక అవకాశము ఇస్తారు. మాతో కలిసి ప్రార్ధన చెయ్యండి. ముఖ్యముగా ఈ సమావేశములో ఉన్నవారు మీరు తెలుసుకోవాలి " దేవా! నేను నిన్ను నమ్ముచున్నాను. నీవే నా సృష్టి కర్తవు.నేను పాపిని. నేను ఎన్నో సార్లు తెలియక మరియు తెలిసి పాపములను చేశాను. నేను తప్పిపోయాను. నేను గురి తప్పాను.నేను పాపములో కూరుకుపోయాను. యేసు, నేను నిన్ను నమ్ముచున్నాను. నువ్వు పరమందున్న తండ్రి యొక్క కుమారుడవు. నువ్వు లోకము యొక్క పాపమూ, నా పాపము తుడిచివేసే దేవుని గొర్రెపిల్లవు. నీవు సిలువలో మరణించితివి అని నేను నమ్ముచున్నాను. నీ పరిశుద్ధ రక్తము, పాపమూ చేసిన నా ఆత్మ కోసం కార్చితివి. నీవు పూడ్చబడిన తరువాత మూడవ రోజు తిరిగి

లేచావు. నువ్వు ఎల్లప్పటికి కూడా జీవించి యున్నావు. నిన్ను నా దేవునిగా పిలుస్తున్నాను. నా రక్షకునిగా పిలుస్తున్నాను. నా జీవితము నీకు ఇస్తున్నాను. నేను నిన్ను ప్రేమించి, నా జీవితకాలమంతయు పూజిస్తాను. నేను నీకు చెందుతాను. మంచి, చెడు,పాపము, నా కల, అన్ని కూడా నీకు ఇస్తున్నాను. నీ చిత్తము నాలో జరిగించుము. నా మంచి చేతల వలన కాదు కానీ, నా నమ్మకము చేత, నీమీద నాకున్న నమ్మకముచేత నేను రక్షిమ్పబడితినని నేను నమ్ముచున్నాను. దేవుని నామములో ప్రార్థిస్తున్నాను. ఆమెన్."

<<<<< పెద్దగా, చాలా సేపు కరతాళ ధ్వనులు>>>>>

ఆ స్పందన అప్పుడు సరియయినదిగాయున్నది.  బైబిల్ చెప్తుంది, పాపులు పస్చ్యాత్తాపపడుట కంటే, మరి పరలోకములో ఏదీ కూడా ఆనందాన్నివ్వదు. ఇది కేవలము పరలోకము ఇక్కడ ఈ రోజు జరిగిన దానికి సాక్ష్యము ఇస్తున్న చిన్న ఉదాహరణ మాత్రమే.  దీనికి సాక్ష్యముగా ఉన్నవారికి, నేను చివరిసారిగా మరియొకసారి ఇక్కడున్న అందరినీ అడిగినట్లు చెప్తూ, నేను ఇక్కడితో ముగించాలనుకుంటున్నాను.  బ్రదర్. బిల్, తన అనుభవాన్ని మనకు చెప్పినందుకు మనమెంతో అదృష్టవంతులము. నేను మిమ్ములను హెచ్చరిస్తూ సవాలు విసిరేస్తూ అడుగుతున్నాను- మీకు నిజముగా పరిశుద్ధాత్మ మీలో జీవించి ఉండి, నేను చెప్పు దానికి సిద్ధముగా లేకుండా ఉంటే, దీనిని అంగీకరించవద్దు. నేను దేనిని కుడా తిరస్కరించడానికి ప్రయత్నించడంలేదు. మీరు నిజముగా సిద్ధముగా లేకపోతే దీనికి అంగీకరించవద్దు. దీనికి 2 భాగములు ఉన్నవి. 1. మనుష్యుని ముఖము చూసి ఎప్పుడూ భయపడను. మనలను అణిచివేసేది ఏమిటంటే, నీవు నిజముగా నరకము, నిజముగా పరలోకము ఉన్నది అనే సంగతి నీకు తెలుసు అని ఇప్పటివరకు అనుకోవడము. నేను ఇంక ఎప్పటికీ కూడా మనుష్యుని ముఖము చూసి భయపడను.2. నాకు తెలిసిన వారందరితో నేను మాట్లాడతాను, నాకు మిగిలిన జీవితమంతా కూడా యేసును గూర్చి, నరకము, స్వర్గము గూర్చి  మాట్లాడతాను. అది గొప్ప ఒడంబడిక. నేను ఎరిగిన ప్రతి ఒక్కరూ, దేవుని కోసం ప్రజలవద్దకు వెళ్ళినప్పుడు ఈ రెండు ఒడంబడికలు చేసుకున్నారు. దేనికోసం మనము ఇతరులతో దేవుని మహిమకరమయిన శుభవార్త పంచుకోనప్పుడు, వారి ఆత్మలను నరకము నుండి రక్షింపనపుడు, ఇంకొకరితో సంబంధం పెంచుకోవాలి?. ఒకరిని మీరు ఎరిగి, వారితో మాట్లాడుతూ,మిమ్మల్ని మీరు ఆనందపరచుకుంటూ వారి సాంగత్యము మీరు ఆనందిస్తూ, వారితో యేసు లేకపోతే మీరు నరకమునకు వెళ్తారు అని చెప్పకపోవడం మీ ఆత్మకు మీరు ద్రోహం చేసుకున్నట్లే. ఈరోజు చూసినదానికి సాక్ష్యము ఇవ్వడానికి, ఈ సత్యమును చెప్పడానికి ప్రతి ఒక్క మానవ సంబంధము ఒక ద్వారము కావలి. ఇది న్యాయమైనది. మీరు దీనిని చెయ్యడానికి సిధముగా లేకుంటే, నాకు అర్ధమవుతుంది. కాని, మీరు ఈ రెండు ఒడంబడికలను చెయ్యడానికి సిధంగా ఉన్నారు అంటే, మీరు ఒప్పుకుంటే, నాతో కలిసి ఇలా చెప్పండి- " దేవా! నేను నిన్ను

నమ్ముచున్నాను. నీ కుమారుడైన యేసు నందు,పరిశుద్ధాత్మయందు నేను నమ్ముచున్నాను. నేను ఈ గంటలో జరిగిన ఈ పోటికి నేను అంగీకరిస్తున్నాను. ఇది నా ఒడంబడిక అని నాకు నేనుగా చెప్పుకుంటున్నాను. నేను ఇంకా ఎప్పటికి కూడా మనుష్యుని ముఖమునకు భయపడను, మనుష్యుల అభిప్రాయమును లెక్కించను. నా కీర్తి నాకు ముఖ్యము కాదు. మానవుని భయమును నేను ఇక నుండి అసహ్యించుకుంటాను. నాకు మిగిలిన జీవితమంతా కూడా యేసు నాకు తెలుసు అని అందరికి యేసును గూర్చి, పరలోకమును గూర్చి మరియు నరకమనే చోటిని గూర్చి చెప్తాను. నేను గీతను దాటుతున్నాను. నేను ఇక నుండి వ్యర్ధమయిన దాని గురించి ఆలోచించను, ఏమీ పట్టని మనిషిలా, ఎటువంటి చింతలేని వాడిలా ఉండను. నేను నీ వాక్యమును తీసుకుంటున్నాను. నేను ఇంకా అస్సలు భయపడను. ఇప్పటినుంది మాట్లాడుతాను. మహోన్నతమైన దేవుని యందు నేను ఒప్పుకుంటున్నాను." దేవా! ప్రజలు తాము జీవించు కాలములో సరిగ్గా నీ కోసం పనిచేయువారిని, నీ కార్యములు జరిగించు వారిని , ఎవరికైతే, నిత్యత్వము కొంచెము దూరములో ఉన్నదనీ, దేవుని యొక్క మహిమాకరమైన పరలోకము, భయంకరమైన నరకము అర్ధమయి, వారియొక్క ప్రాధాన్యతలు మార్చుకునేవారిని, నీ యొక్క సైన్యమును, ఈ నగరమునందు,దేశమునందు, ప్రపంచమునందు లేవనెత్తండి తండ్రి!. ఇప్పుడు మేము నీ కృపకోసం వేడుకుంటున్నాము. వారు బహు సాహసవంతమైన ఒప్పందాన్ని అంగీకరించారు దేవా!. మీ కృప లేకుండా ఎదీ కూడా చెయ్యలేము తండ్రి. దేవుని వాక్యము ఏమి చెప్తుందో, అది చెయ్యడానికి కేవలము నీ కృప సరిపోతుంది అని మేము తలంచున్నాము తండ్రి!. కృప,కృప, ఇక్కడ ఉన్నవారి మీద దేవుని నామమున కృప కలుగునుగాక.

పూర్తి సాక్ష్యమునకై, "నరకములో 23 నిమిషములు" అమెజాన్. కామ్. నందు కొనుగోలు చెయ్యండి.

Translated to Telugu by Mounika Mamillapalli

Email: mounika.mamillapalli@gmail.com.